
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 20, డిసెంబర్ 2025 16 పేజీలు





2లో...

## యధావిధిగా ప్రజావాణి

### కలెక్టర్ ఎం.హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుంచి యధావిధిగా నిర్వహించనున్నట్లు






## పైసలు పాయే..
# పదవి రాక పాయే

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాయి. బ్యాలెట్ బాక్సులు సీల్ అయ్యాయి. ఫలితాలు వెలువడ్డాయి. కానీ.. గ్రామాల్లో మాత్రం మరో రకమైన పోరాటంమొదలైంది.పైసలు పాయే, పదవి రాక పాయే అన్న ఆవేదనతో ఓడిపోయిన అభ్యర్థులు, వారి అనుచరులు అప్పుల భారంతో కుంగిపోతున్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసిన ఖర్చులు, అప్పులు ఎలా తీర్చాలన్న ప్రశ్న ఇప్పుడు ప్రతి గ్రామంలో మారుమోగుతోంది.



**లెక్కలు దాటిన ఖర్చులు**

సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలే అయినా ఖర్చులు మాత్రం లక్షల్లోకి చేరాయి. బ్యానర్లు, ఫ్లెక్సీలు, వాహనాలు, మైక్ సెట్లు, భోజనాలు, ప్రచార బృందాలు, సోషల్ మీడియాలో ప్రచారం – ఒక్కో అభ్యర్థి సగటున రూ. 5 లక్షల నుంచి 15 లక్షల వరకు ఖర్చు చేసినట్లు అంచనా. అధికార పార్టీ లేదా ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థులైతే ఈ మొత్తం మరింత పెరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. గెలిస్తే ఏదో ఒకరకంగాతిరిగిసంపాదించుకుంటాం

**ప్రచారం కోసం చేసిన అప్పులు తీర్చేది ఎట్లా ..!**

**పోల్ పోస్టుమార్టంలో రాజకీయ పార్టీలు**

**ఓడిపోయిన అభ్యర్థులు, అనుచరుల గగ్గోలు**

**అంతర్మథనంలో నేతలు**

2 లో..



2 లో..

## అభివృద్ధి పనులపై..
# ఫోకస్

**ప్రణాళిక రూపకల్పనలో.....**

**నూతన పాలకవర్గాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా అడుగులు**

**అభివృద్ధిలో గ్రామాలను అగ్ర భాగాన నిలిపేలా చర్యలు**

**ఏకగ్రీవ పంచాయతీలకు నిధుల విడుదలకు డిమాండ్**

**ఈనెల 22న నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం, మొదటి సమావేశం నిర్వహణ**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. గ్రామాలను అభివృద్ధిలో అగ్ర భాగాన నిలుపుతామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి ఎజెండాతో ముందుకు సాగుతామని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడినందున గెలవగానే ప్రభుత్వం నుంచి నిధులు రప్పించి అభివృద్ధిని గ్రామాల్లో పరుగులు పెట్టిస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు కూడా అర్హులందరికీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరెన్నో హామీలతో ప్రజల ముందుకు వెళ్లి గెలిపించాలని



## ముందస్తు అప్రమత్తతతో విపత్తుల సమయంలో
# ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 19**

ముందస్తు అప్రమత్తతతో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు అని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్స్ర్సైజ్ కార్యక్రమ నిర్వహణ,




2 లో..

వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్

# పైసలు పాయే.. పదవి రాక పాయే

**(మొదటి పేజీ తరువాయి..)**

అనుకున్నాం,ఓడిపోయాక అప్పులే మిగిలాయని ఓ ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ప్రభాత వార్తతో తమ గోడును వెలిబుచ్చారు.

**అప్పుల ఊబిలో అభ్యర్థులు...**

ఎన్నికల ముందు స్నేహితులు, బంధువులు, వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్న అప్పులు ఇప్పుడు వెంటాడుతున్నాయి.కొన్ని గ్రామాల్లో వడ్డీ వ్యాపారులు నేరుగా ఇళ్లకు వెళ్లి ఒత్తిడి తెస్తుండటంతో అభ్యర్థుల కుటుంబాల్లో ఉద్రిక్తత నెలకొంది.ఇక అనుచరులు కూడా ఖర్చులు పెట్టి, ఫలితం రాకపోవడంతో నేతలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**నేతల అంతర్మథనం...**

ఓటమి అనంతరం అనుచరుల నుంచి ప్రశ్నలు మొదలయ్యాయి.మా ఖర్చుల సంగతేంటి?,పార్టీ నుంచి సహాయం ఎందుకు లేదు?అనే ప్రశ్నలతో నేతలు మోనంగా మారుతున్నారు.కొంతమంది నేతలు రాజకీయాల నుంచి విరమించుకోవాలన్న ఆలోచనలో ఉన్నారని సమాచారం.

**పార్టీల్లో పోలింగ్ పోస్టుమార్టం..**

ఫలితాల అనంతరం రాజకీయ పార్టీల్లో అంతర్గత సమీక్షలు జరుగుతున్నాయి.అభ్యర్థుల ఎంపికలో తప్పిదాలా?డబ్బు ప్రభావం ఎంత పనిచేసింది?ప్రజా వ్యతిరేకతకు కారణాలేంటి? అనే అంశాలపై పార్టీలు పోస్టుమార్టం చేస్తున్నాయి.అయితే గ్రౌండ్ లెవల్ కార్యకర్తల అభిప్రాయాలు మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రజాస్వామ్యానికి పెరుగుతున్న ఖర్చు భారమా?...**

గ్రామ స్థాయి ప్రజాస్వామ్యం డబ్బు ప్రభావంతో బలహీనపడుతోందన్న అభిప్రాయం బలపడుతోంది.పదవి కోసం అప్పుల పాలై, ఓటమితో జీవితాలే తలకిందులు అవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.ఎన్నికల ఖర్చులపై కఠిన నియంత్రణలు, రాజకీయ పార్టీల బాధ్యత పెరగాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

**చివరికి మిగిలింది..**

పదవి దక్కినవారికి అధికార ఆనందం.. ఓడినవారికి అప్పుల భారం మిగిలింది.గ్రామ రాజకీయాల్లో డబ్బు ,పదవి మధ్య పోరు ఇంకా కొనసాగుతూనే ఉందని ఈ ఎన్నికలు మరోసారి స్పష్టంచేశాయి.

# అభివృద్ధి పనులపై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

కోరారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందున వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దని నూతన పాలకవర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే ఈనెల 22న ప్రమాణస్వీకారం చేయగానే మొదటి సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులపై చర్చించేందుకు పాలకవర్గాలు చర్యలు తీసుకుంటున్నాయి. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి ఎజెండాతో ముందుకు సాగితేనే ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాలను అభివృద్ధిలో అగ్ర భాగాన నిలపవచ్చని నూతన పాలకవర్గాలు యోచిస్తున్నాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేస్తాయి. సదరు నిధుల తోటి అభివృద్ధిని పరుగులు పెట్టించేలా సర్పంచులు కృషి చేయనున్నారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలంటే అభివృద్ధి చేయక తప్పదు అంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. సర్పంచులు, వార్డు సభ్యులు మంచి జోష్ లో ఉన్నారు. అభివృద్ధి మంత్రాన్ని పఠిస్తున్నారు. ఏకగ్రీవమైన పంచాయితీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వము ఏకగ్రీవమైన పంచాయితీలకు 10 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తామని మొండి చేయి చూపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఏకగ్రీవ పంచాయతీలకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కొత్తగా ఎన్నికైన పలువురు సర్పంచులు కోరుతున్నారు. వివిధ పార్టీల నాయకులు ఒక తాటిపైకి వచ్చి ఏకగ్రీవం చేసుకునేందుకు ఎంతగానో శ్రమించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వము ముందు చూపుతో ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు. రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ఎన్నో పనులు పెండింగ్ లో ఉన్నాయి. అభివృద్ధి కొంతమేరకు కుంటుపడింది. ప్రత్యేక అధికారులు పనులు పూర్తికావించడంలో అంతగా శ్రద్ధ చూపలేదు. నిధుల కొరత కారణంగా పలు పనులు నిలిచిపోయాయి. కొత్తగా ఏర్పడ్డ పాలకవర్గాలకు గ్రామాల్లో పెండింగ్ సమస్యలు సవాలుగా మారాయి. ఈ క్రమంలోనే ఒక్కొక్క సమస్య పరిష్కరించేందుకు ప్రణాళికను రూపొందించే పనిలో పాలకవర్గాలు ఉన్నాయి. గ్రామాల్లో ప్రజలు చైతన్యవంతులు అయినందున ఎంత మాత్రం అభివృద్ధిలో నిరక్ష్యం చేస్తే అదును చూసి గుణపాఠం నేర్పుతారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడ్డ పాలకవర్గాలు అత్యంత జాగ్రత్తగా పాలన కొనసాగించాల్సి ఉంటుంది. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద నిధులు విడుదల అవుతున్నాయి. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా కొత్త పాలకవర్గాలు అడుగులు వేస్తున్నాయి. అంతేకాకుండా సిసి రోడ్లు, మురుగు కాలువలు, ఇంకుడు గుంతలు, నర్సరీల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఉపాధి పథకం కింద గ్రామపంచాయతీలో నిర్వహిస్తారు. అభివృద్ధి పనులతో పాటు మరెన్నో సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత నిర్వహించాల్సిన అవసరం గ్రామపంచాయతీ పాలకవర్గాలపై ఉంది. డంపింగ్ యార్డ్ లను వినియోగంలోకి తీసుకురావాలి . పారిశుధ్య పనులు చేపట్టాలి. రాష్ట్ర ఆర్థిక సంఘం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తుంది. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలి. అంతేకాకుండా మిషన్ భగీరథ నీటి సరఫరా నిర్వహణ వైకుంఠధామాల్లో వసతుల కల్పన తదితర కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీకి ఆర్థిక వనరులను కూడా సమకూర్చుకోవాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉంటుంది. ఇంటి పన్ను, నీటి పన్ను, గృహ నిర్మాణాల అనుమతి గ్రామపంచాయతీ ఇవ్వాల్సిందే. పలు విధాలుగా గ్రామపంచాయ తీకి ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలి. దేశాభివృద్ధికి పల్లె సీమలు పట్టుగొమ్మలు అయినందున గ్రామాల అభివృద్ధిపై కొత్త పాలకవర్గాలు ఫోకస్ పెడుతున్నాయి.

# ముందస్తు అప్రమత్తతతో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు

**(మొదటి పేజీ తరువాయి..)**




రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆయన ఆదేశించారు.ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాన్ని నివారించడంతోపాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో సుమారు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీటి విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియో గించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ , ఏఎస్పి రమేష్ ,జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి సందీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యధావిధిగా ప్రజావాణి

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యినందున ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యథావిధిగా కొనసాగించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

# సీతారామ కెనాల్ పనులపై ప్రత్యేక దృష్టి

**షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**రోప్ వే నిర్మాణ పనులు నాణ్యతతో డిసెంబర్ 2026 నాటికి పూర్తి**

**నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి**

**మంచుకొండ క్రింద 29 చెరువులు సాగునీరు**

**అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల**

ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాతవార్త:

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షి ంచారు. అనంతరం సమావేశం లో ఆయన మాట్లాడారు.ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హోటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు ప్రస్తుతానికి 20 శాతం పని జరిగిందని, రోప్ వే లో వాడే మేటిరియల్ తయారీ దశలో ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించాలని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 2025 లో భూమి అప్పగించినందున 15 నెలలో అగ్రిమెంట్ ప్రకారం డిసెంబర్ 2026 వరకు పనులు పూర్తి కావాలని అన్నారు. శిల్పారామం నిర్మాణానికి 5 ఎకరాల 2 గుంటల భూమి కేటాయించామని అన్నారు. పార్క్ స్థలంలో 22 గుంటల భూమి గేట్ ఏర్పాటు అవసరం ఉందని, దీనికి ప్రత్యామ్నాయ భూ కేటాయింపు అవకాశాలు పరిశీలించాలని అన్నారు.

రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు.

## ఉపసర్పంచ్ ఆకుల కృష్ణను సన్మానించిన ఏసిరెడ్డి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైన ఆకుల కృష్ణ, అలాగే పార్టీ తరుపున గెలిచిన వార్డు సభ్యులను శుక్రవారం ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్, గుండ్రాంపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ నాయకులు బండ కిష్టయ్య, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రయ్య, చెరుకు స్వామి గౌడ్, చెరుకు రామలింగం, రాచకొండ శ్రీనివాస్, అన్నెబోయిన రమేష్, బుస్సు మధుసూధన్, దొంతరబోయిన శ్రీకాంత్, బడే రవి, బొడిగె బాలరాజు, నమ్ముల కిరణ్, గోపగోని లింగస్వామి, బుస్సు శ్రీను, కాసర్ల నర్సింహ, కుర్మతి భిక్షపతి, మిద్దెల మధు, బండ భిక్షం, చెరుకు వెంకటేష్, దొంతరబోయిన శేఖర్, జిల్లా వెంకటేష్, కాసర్ల రాజు, కుర్మతి లింగస్వామి, సీమ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరమళ్ల అరుణ్ కుమార్‌ను సన్మానించిన సంజయ్ దాస్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి 830 ఓట్లు సాధించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వీరమళ్ల అరుణ్ కుమార్ ను శుక్రవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ఆదరణతో అరుణ్ కుమార్ పోటీ చేసి, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా 830 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలవడం నేటి యువతకు, కొత్తతరం రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. భవిష్యత్తులో ఆయనకు మంచి అవకాశాలు లభిస్తాయని, తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీర్వాదమే తనకు ప్రధాన బలమని పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శకత, సేవ అనే మూడు సూత్రాలే తన లక్ష్యాలని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలతో ఇంటింటికీ తిరిగి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు జోగు లింగస్వామి, వెల్దుర్తి రాజు, మణికంత, మచ్చి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు అన్నారంలో బిజెపి బోణీ

### వార్డు సభ్యునిగా ఎన్నికైన గున్నాల నాగరాజు

**కట్టంగూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలంలో గ్రామ పంచాయితీ మొదటి విడుత ఈ నెల 11 న జరిగిన ఎన్నికలలో చెర్వుఅన్నారం గ్రామంలో మిత్రపక్షాల మద్దతుతో భారతీయ జనతా పార్టీ నుండి 7వ వార్డ్ మెంబర్ గా బిజెపి యువమోర్చా జిల్లా నాయకులు గున్నాల నాగరాజు విజయం సాధించారు. చెరువు అన్నారం గ్రామంలో మొదటి సారిగా బిజెపి నుండి ప్రజా ప్రతినిధిగా గెలుపొందడంతో బిజెపి శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా గున్నాల నాగరాజు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో తాను ప్రజా సేవ చెయ్యాలనే సంకల్పం తో పోటీ చెయ్యడం జరిగిందని, తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి, సహకరించిన మిత్ర పక్షాల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను గ్రామం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.



విద్యార్థి దశ నుండి విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ఎన్నో సమస్యలపైన పోరాటం చెయ్యడం జరిగిందని, ఈ నెల 22 న వార్డ్ మెంబెర్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు గున్నాల వెల్లడించారు.

## ఆలయానికి మిక్సీ విరాళంగా అందించిన భక్తులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 19**


నార్కెట్పల్లి పట్టణానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ ప్రజ్ఞాపురం శివశంకర్ జ్యోతి దంపతులు పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయానికి రూ. 4500/ విలువచేసే మిక్సీ గ్రైండర్ ను విరాళంగా అందజేశారు. ఆలయంలో ప్రతినిత్యం జరుగుతున్న పూజా కార్యక్రమాలకు సంబంధించి వంటలు, ప్రసాదాలు వంటివి తయారు చేయడానికి మిక్సీ ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ అన్నారు. దాతలను స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు అర్చకులు వేదాశిస్సులు అందజేశారు. ఈ విధంగానే దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఐత రాజు రమేష్. సామ కొండల్ రెడ్డి. బెల్లి దశరథ. బిల్లాకంటి శ్రీకాంత్. కొప్పు భాగ్యమ్మ. పాల్గొన్నారు.



## దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

### కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబు

**కట్టంగూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



కట్టంగూర్ ఉపసర్పంచ్ ఎన్నికల సందర్భంగా తనపై భౌతికంగా దాడికి చేసిన వారిపై చర్యలు తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలని నూతనంగా ఎన్నికైన కట్టంగూర్ ఉపసర్పంచ్ గుండు రాంబాబు కోరారు. శుక్రవారం కట్టంగూరులో విలేకరులతో ఆయన మాట్లాడారు. అధికారుల ఆదేశాల మేరకు తాను ఉపసర్పంచ్ ఎన్నికల్లో పాల్గొనేందుకు గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్న తనపై కట్టంగూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సుంకరబోయిన నరసింహ, ఏనుగు సైదులు, ఏకుల సైదులు, పెద్ది బాల నరసింహ, చెరుకు యాదగిరి, ఏనుగు కృష్ణ లతోపాటు మరికొంతమంది తన చొక్కాను పట్టి పిడి గుద్దులు గుద్ది చంపుతామని బెదిరించినట్లు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు అయితగోని సైదులు, యరుకల శశి, కానుగు శ్రీనివాస్, అయితగోని సైదమ్మ, ముషం లావణ్య, బొమ్మగాని మహేష్, మైనం ఉమ తదితరులు ఉన్నారు.




## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**



చెట్టుకు ఉరి వేసుకొని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సుధీర్ ఓర్వాన్ (22) చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని దశమి ల్యాబ్ పరిశ్రమలో గత కొంతకాలంగా హెల్పర్‌గా పనిచేస్తూ, అక్కడి లేబర్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. జార్ఖండ్ రాష్ట్రంలో తన స్వగ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్న సుధీర్, ఆమెను వదిలి దూరంగా పనిచేయడం ఇష్టం లేక, ఆమె తనకు దూరమవుతుందన్న ఆందోళనతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం పరిశ్రమ లేబర్ క్వార్టర్స్‌కు సమీపంలోని చెట్టుకు బ్లాంకెట్‌తో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరుడు అనిల్ లోహర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ వెంకటయ్య తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి సహకరిస్తాను రేగట్టే



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 19** నార్కెట్పల్లి మండలంలో షేరుబావి గూడెం గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బత్తుల అంజి రెడ్డి, వార్డు సభ్యులను శాలువా తో ఘనంగా సన్మానించారు నల్గొండ జిల్లా మాజీ గ్రంథాల చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి. అదేవిధంగా బత్తుల అంజిరెడ్డి తన ఎన్నికకు అన్ని విధాలుగా సహకరించిన రేగట్టే మల్లికార్జున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ షేర్బాయ్ గూడెం గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తన యొక్క సహాయ సహకారాలు, గ్రామ అభివృద్ధికి తన వంతు పాత్ర ఉంటుందని అన్నారు. వీరి వెంట మాజీ షేర్ బావి గూడెం సర్పంచ్ సత్తిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, బొల్లెద్దు సైదులు తదితరులు ఉన్నారు.

## కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కు ఘన సన్మానం.

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 19** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నార్కట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షులు రాధారపు దేవయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపొందిన జేరిపోతుల భరత్ ను ఆహ్వానించి, కుమ్మర్లందరూ ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాధారపు బిక్షపతి, మండల అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధారపు రమేష్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి నాగరాజు, మాజీ ఎంపీటీసీ రాధారపు విజయలక్ష్మి, రాధారపు ఇందిర, కమిటీ సభ్యులు రాధారపు యాదగిరి, నరుకుడు పిండెల నరసింహ, రాధారపు వెంకటయ్య, బండారు సత్యనారాయణ, నిమ్మనగోటి శివశంకర్, రాధారపు సైదులు, రాధారపు దశరథ, రాధారపు వీరస్వామి, పెనిమల్ల ఆంజనేయులు, గంగాధరి మధు, గంగాధరి కృష్ణయ్య, రాధారపు సత్యనారాయణ, పోతుగంటి యాదయ్య, బండారు పవన్ కళ్యాణ్, రాధారపు భరత్, రాధారపు భాను తదితరులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా యాసంగి వ్యవసాయ పనులు

**నడిగూడెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త** : మండలంలో యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు కూడా పూర్తి కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. సాగర్ ఎడమ కాలువ కింద, చెరువుల కింద, వ్యవసాయ బావులు, బోర్ల కింద పనులు వేగవంతమయ్యాయి. నార్లు పోశారు. దుక్కులు దున్నుతున్నారు. ఈ నెలాఖరు నాటికి నాట్లు వేసే పనులు పూర్తికానున్నాయి. అదునులో రైతులు యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వము అందజేయాల్సిన పైకము రైతుల ఖాతాల్లో జమ కాలేదు. రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. తుఫానులకు, అకాల వర్షాలకు గడచిన వానాకాలం సీజన్లో రైతులు నష్టపోయారు. దిగుబడి కూడా తగ్గింది. తుఫానుకు వానాకాలంలో పంట చేతికొచ్చిన సమయానికి వరి పైర్లు నేలకొరిగాయి. దీంతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు. యాసంగి సీజన్ పై కొండంత ఆశ పెట్టుకున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి పరిస్థితులు అనుకూలంగా ఉంటే రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి. శ్రీవరి సాగు పద్ధతిలో కూడా వరి సాగు చేస్తున్నారు. వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. రైతులు ఈ పద్ధతి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో పలు గ్రామాలలో వెదజల్లే పద్ధతికి రైతులు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుంటున్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. వానాకాలం సీజన్లో మాదిరిగా యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పాత పద్ధతిలో యూరియా అందించాలని కోరుతున్నారు. ఆయకట్టు ఆయకట్టు లేని గ్రామాలలో యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కూలీల కొరత కారణంగా రైతులు యంత్రాలను వినియోగిస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో కొన్ని గ్రామాలలో కూలీలు అందుబాటులో ఉండటంతో రైతుల ఇబ్బందులు తొలిగాయి. ఈ యాసంగి సీజన్లో అధిక దిగుబడి సాధించే దిశగా రైతులు చర్యలు చేపట్టారు.




## పాత పద్దతిలోనే యూరియా విక్రయించాలి

**నడిగూడెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అసమర్ధపు విధానాల వల్ల ముఖ్యంగా రైతాంగం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. యాసంగి సాగు నిమిత్తం రైతులు నెల క్రితమే నార్లు పోసి, ప్రస్తుతం నాట్లు వేసే పనుల్లో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ఈ తరుణంలో ప్రభుత్వం యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని రైతాంగాన్ని ఆదేశించడం భావ్యం కాదని చెప్పారు. రైతాంగంలో నూటికి తొంభై మంది దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉండవని తెలిపారు. అదీగాక గ్రామాల్లో సిగ్నల్స్ ఉండవని, ఉన్నా ఒక్కసారి చెబితే అర్ధం చేసికొని యాప్ నుపయోగించి యూరియా బుక్ చేసుకోవడం రైతులకి అసాధ్యమని చెప్పారు. భూమి పాసుబుక్ ఉన్న యజమానులే వ్యవసాయం చేయరని, సాదాబైనామా, భూతగాదాలు, కౌలు మూలంగా పాసుబుక్ లు లేకుండా వ్యవసాయం చేసే వారూ ఉంటారని, అలాంటి రైతులు యాప్ ద్వారా యూరియా ఎలా బుక్ చేస్తారని ప్రశ్నించారు. రేయనక, పగలనక, ఎండనక, వాననక కష్టపడే రైతులని యాప్ ల పేరిట ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి ఎంతమాత్రం సమంజసం కాదని చెప్పారు. కనుక ఈ వేసవి సీజన్ పూర్తి అయ్యేంత వరకు పాత పద్దతిలోనే రైతాంగానికి యూరియా విక్రయించాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

## నాడు వైద్య సేవ నేడు ప్రజాసే

**ాపాలకవీడు, డిసెంబర్, 19, ప్రభాతవార్త**



జాన్ పహాడ్ గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ గా పనిచేసి, నేడు గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన అరుదైన సంఘటన సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, జాన్ పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. జాన్ పహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలోకి దిగిన కేలావత్. కవితకిరణ్, బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన రమావత్ లక్ష్మీపై 288 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. కవిత కిరణ్ దంపతులు గతంలో అదే గ్రామపంచాయతీలో వైద్య సేవలందించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో వైద్య సేవలు అందిస్తూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలుపొందటం పలువురిని ఆశ్చర్యాన్ని గురిచేసింది. కెలావత్ కవిత కిరణ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు ఆయన అండదండలతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానంతో ఆదరించిన జాన్ పహాడ్ గ్రామ ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీతో ఇద్దరు గెలుపు సాధ్యం రాజీమార్గమే రాజమార్గం

**మునగాల ,డిసెంబర్ 19, ప్రభాతవార్త :**



రాజితో ఇద్దరు గెలుపు సాధ్యమని రాజీమార్గమే రాజమార్గం అని సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరి తగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న పలు కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని భవిష్యత్తును వృథా చేసుకోవద్దని తెలిపారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆదర్శప్రాయుడు అక్కిరాజు...



**కోదాడ, డిసెంబర్ 19,ప్రభాతవార్త :**

పబ్లిక్ క్లబ్ అభివృద్ధిలో అక్కిరాజు వెంకట్రావు చేసిన సేవలు చిరస్మరణీయమని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. శుక్రవారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన క్లబ్ శాశ్వత సభ్యుడు అక్కిరాజు వెంకట్రావు చిత్రపటానికి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించారు. రెండు నిమిషాలు మోనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చింతలపాటి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఓరుగంటి రవి, మేకల వెంకటరావు, హరిబాబు చింతలపాటి శ్రీను పోటు రంగారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం



**గట్టుప్పల, డిసెంబర్ 19 ప్రభాతవా**

గ్తట్టుప్పల గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం, ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపసర్పంచ్ కమ్మం లక్ష్మయ్యలను సింగిల్ విండో డైరెక్టర్ చేరుపల్లి ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్, ఉపసర్పంచ్‌లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి సిల్క్ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు నామని శివరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామని బుచ్చయ్య, సుధాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి పి టి యు మండల కమిటీ ఎన్నిక

**మునగాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**





తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిమ్మల శ్రీనివాస్, కడపర్తి శ్రీనివాస్ నాయుడు హాజరైనారు. రాష్ట్రంలో ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని జనవరిలో ఆరోడియే వస్తుంది కాబట్టి పెండింగ్లో ఉన్న డీఏల్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మునగాల మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా వక్కంతల భరత్ బాబు యుపిఎస్ జగన్నాథపురం, ప్రధాన కార్యదర్శిగా ఏలేటి హరికృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహుల గూడెం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఆత్మకూరు మండల అధ్యక్షులు వై సుభాష్ చంద్రబోస్ వ్యవహరించారు. నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ఉపాధ్యాయుల సమస్యల ను పరిష్కరించడంలో టి.పి.టి.యు పక్షాన ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. మండలం లో టి. పి. టి యు, బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన



**రాజాపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

యూరియా కావాలంటే మొబైల్ యాప్ లో బుక్ చేసుకుంటేనే వస్తుందని వ్యవసాయ అధికారులు పద్మజ తెలిపారు. దీనికి సంబంధించిన అవగాహన కార్యక్రమం రైతులందరికీ శుక్రవారం రాజపేట క్లస్టర్ రైతు వేదికలలో నిర్వహించారు. రైతులు యాప్ లో బుకింగ్ చేసుకునే విధానాన్ని వివరించారు. యూరియా సమర్ధవంతంగా పంపిణీ చేయడానికి స్పెల్స్ లుగా విభజించినట్లు తెలిపారు. స్టాకు వివరాలు అన్ని యాప్ లోనే ఉంటాయన్నారు. యూరియా బుక్ చేసుకొని తీసుకువెళ్లడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పాస్బుక్కు కు మొబైల్ నెంబర్ లింక్ లేని వారు సంబంధిత క్లస్టర్ ఏఈఓ లను సంప్రదించి లింకు చేసుకోవాలని లింకు చేయగానే వెంటనే యాడ్ కాదని వారం రోజు సమయం పడుతుందని ఓపికతో రైతులందరూ సహకరించాలని కోరారు.

## మొదటి పాలకవర్గ సమావేశం

**నడిగూడెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**

ఈనెల 22న గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఉదయం 11 గంటలకు మండలంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో నిర్వహించనున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మండల అభివృద్ధి అధికారి మల్సూర్ నాయక్ పంచాయతీ కార్యదర్శులను మొదటి సమావేశం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మొదటి సమావేశంలో పలు కార్యక్రమాల గురించి చర్చించనున్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**

ఈ నెల 21 వ జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను నడిగూడెం మండల పరిధిలో ఉన్న కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# ఎస్ పి ఎఫ్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన

నాగార్జునసాగర్, ప్రభాతవార్త డిసెంబర్, 19 : నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి సిపిఆర్, ప్రథమ చికిత్సలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రష్మీ సిపిఆర్ అనే విధానాన్ని ఎప్పుడు చేయాలి, ఎలా చేయాలి, ఏ పరిస్థితిలో చేయకూడదు మొదలగు వివరాలను ఎస్ పి ఎఫ్ సిబ్బందికి ప్రాక్టికల్గా వివరించారు. దీంతోపాటు పాముకాటు,తేలుకాటు గురైనప్పుడు అత్యవసర పరిస్థితిలలో ఎలా



స్పందించాలనే వివరాలను తెలియజేశారు. డాక్టర్ నాగేంద్రబాబు అవసరమైనప్పుడు ప్రథమ చికిత్సను ఎలా అందించాలనే విషయాలను తెలియజే శారు. ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ సెంటర్ కౌన్సిలర్ మంచా నాయక్ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్ ఐ లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడులు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తమ సిబ్బందికి సి పి ఆర్, ఫస్ట్ ఎయిడ్ ల పై నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. సిపిఆర్ లాంటి అత్యవసర చికిత్స విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటే అవసరమైనప్పుడు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయ సూపరెండెంట్ దుర్గాప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్లు అంజయ్య, వీర బాబు, రాజు, ఎస్ పి ఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ లు మహమూద్, కె ఆర్ రెడ్డి, అంబూ చౌహాన్, శ్రీనివాసరావు లా తో పాటు సాగర్ జెన్కో, సాగర్ డ్యాం భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

# బి.ఆర్.యస్ పార్టీ బలోపేతానికి కృషి: యం.సి కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 19: బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇటీవల స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో సర్పంచులుగా మరియు ఉప సర్పంచులుగా,వార్డ్ మెంబర్లుగా విజయం సాధించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా ప్రత్యేక అభినందనలు. గత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కొంత బలహీనంగా కనపడినప్పటికీ రెండు సంవత్సరాల కాంగ్రెస్ అసమర్థత పరిపాలన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తన సత్తాను చాటిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు



అంచనా వేసిన ఫలితాలు గానీ, ఆశించిన ఫలితాలు గానీ రాలేదన్నారు. ఈ కష్టకాలంలో పార్టీకి వెన్నుదండగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి గాని, పార్టీ నాయకుల సమస్యలకు గాని శాసనమండలి సభ్యుడిగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి అండదండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కేవీ రామారావు, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, హాలియా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల మాజీ అధ్యక్షుడు బీవీ రమణ రాజు, హాలియా పట్టణ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి శ్రీరాములు, యనమల సత్యం, పేరూరు మాజీ సర్పంచ్ నాగరాజు,ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, జలీల్,అంజాద్ ఖాన్, షేక్ జానీ, మక్బుల్, గుంటక మధుసూదన్ రెడ్డి, రాజేష్ రెడ్డి, మధు చారి, దేశ బాలు నాయక్, కిషోర్ నాయక్, గంగరాజు యాదవ్, షేక్ ఖాసిం, రామలింగయ్య యాదవ్,చేగుండి కృష్ణ యాదవ్,దుబ్బ శివాజీ, రావులపాటి ఎల్లయ్య, మద్దిమడుగు మార్క్, బెజవాడ కృష్ణ, కొట్టాల శీను, కంచుకొమ్ముల నరసింహ, పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల సరఫరా

హాలియా (తిరుమలగిరి సాగర్) డిసెంబర్ 19 ప్రభాతవార్త : రైతులు ఫర్టిలైజర్ దుకాణాలు లేదా పరపతి సంఘాల వద్ద బారులు తీరకుండా యాప్ ద్వారా ఇంటి నుంచే యూరియా కొనుగోలు చేసే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది అన్నారు మండల వ్యవసాయ అధికారిని హర్షిఎరువుల అమ్మకంలో ప్రవేశపెట్టబోతున్న నూతన విధానంపై వ్యవసాయ శాఖ అధికారులకు, అధికృత ఎరువులు వ్యాపారులకు గత రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అన్నారు ఇక నుండి ఈ విధానం అందుబాటులోకి వస్తుంది,అని ఎరువుల విక్రయాలు ఈ యాప్ ద్వారానే జరగనున్నాయి.అన్నారు మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయవలసి ఉంటుంది. అన్నారు రైతు యొక్క సాగు విస్తీర్ణం, సాగు చేసే పంట ఆధారంగా ఎరువుల సరఫరా ఉంటుంది. అని రైతులు యాప్ లో తమకు సౌకర్యంగా ఉన్న అధికృత డీలర్ లేదా సహకార సంఘాన్ని ఎంపిక చేసుకోవచ్చు. యూరియాని బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుంది. ఐడితోపాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ తీసుకొని ఎంపిక చేసుకున్న డీలరు లేదా సహకార సంఘం దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా యూరియా సరఫరా 4 విడుదలగా విభజించబడింది. ఎకరం ఉన్న రైతుకు ఒకే విడత యూరియా అందుతుంది. 2 5 ఎకరాలు ఉన్నవారికి రెండు విడతల్లో అందుతుంది. 520 ఎకరాలకు మూడు విడతల్లో మరియు 20 ఎకరాలకు నాలుగు విడతల్లో ఎరువుల సరఫరా ఉంటుంది. అని చరవాణిలోని ప్లే స్టోర్ నుంచి ఫెర్టిలైజర్ యాప్ఓ ను డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ లో సంబంధిత రైతు పట్టాదారు పాసుపుస్తకం సంఖ్యను నమోదు



చేయగానే ఆధార్ కు లింక్ చేసిన నంబర్ కు ఓటిపి వస్తుంది. దీనిని నమోదు చేయగానే రైతు భూవిస్తీర్ణం సాగు చేసిన పంటల వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా లభ్యమవుతుందో కనిపిస్తుంది. రైతు తమకు కావలసిన డీలర్ దగ్గర నుంచి ఎరువుల బస్తాలను బుక్ చేసుకోవచ్చు.అని వివరించారు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడంలో ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖను సంప్రదించవచ్చు అన్నారు

# స్వతంత్ర అభ్యర్థిని వరించిన విజయం

పాలకవీడు, నవంబర్,19, ప్రభాతవార్త

పాలకవీడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా విద్యవంతురాలు పల్లిసుజాత అనూహ్యంగా విజయం సాధించారు. పాలకవీడు గ్రామ పంచాయతీను ఎస్సీ మహిళాకు రిజర్వేషన్ కేటాయించగా గ్రామానికి చెందిన ఉన్నత చదువులు చదివిన పల్లి సుజాత గ్రామానికి సేవ చేయాలని కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి బరిలోకి దిగి తనదైన శైలిలో వినూత్న ప్రచారం నిర్వహించి అత్యధిక ఓట్లను సాధించి సర్పంచ్ పీఠాన్ని దక్కించుకున్నారు. గ్రామ పంచాయతీ లో మొత్తం ఎనిమిది వార్డ్ లు ఉండగా 7 వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించగా ఒక వార్డు లో బిజెపి బలపరిచిన అభ్యర్థి విజయం సాధించి మొదటిసారిగా ఖాతా తెరిచారు. కేవలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి సమీప ప్రత్యర్థి రాయాలమ్మ పై 8 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి పలువురు రాజకీయ నాయకులను ఆశ్చర్యానికి గురి చేసింది. సుజాత తల్లి గతంలో సమఖభావన సంఘం నాయకురాలిగా గ్రామంలో సేవలందించడం, ఇతర కుటుంబ సభ్యులు ఆర్ఎంపీ గా, ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ ప్రొవైడర్ మిని బ్యాంక్ గా సేవలందిస్తుండటంతో బరిలో నిలిచిన మిగతా వారికంటే ఉన్నత విద్యను అభ్యసించడంతో ఓటర్లు రాజకీయ చైతన్యంతో సుజాత కు సర్పంచ్ పీఠాన్ని కట్టబెట్టారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రాజకీయాలకతీతంగా ఎలాంటి భేదం లేకుండా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తానని, గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామానికి గ్రామ ప్రజలకు సేవచేసే అవకాశం రావడం పూర్వ జన్మ సుకృతం గా భావిస్తూ నీతి నిజాయితీ అంకితభావంతో గ్రామ ప్రజలకు సేవలు చేస్తానని స్పష్టం చేశారు.




# నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం.

త్రిపురారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త: మిర్యాలగూడ220/132/33 కె.వి ఈ హెచ్ టి వి ఉపకేంద్రం నందు నిర్వహణ పనులు ఉన్నందున మండల కేంద్రంతో పాటు మాటూరు, నీలాయిగూడెం, పెద్దదేవులపల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాలకు ఈనెల 19 తేదీలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్న ట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయా విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల వివిధ కేటగిరీల వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ అధికారులు సిబ్బందికి సహకరించాలన్నారు.

# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి



హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 19: ప్రజలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని అనన్య వెంచర్ల నిర్వహించిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలలోని గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు 7,49,500 రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కేవీ రామారావు, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, హాలియా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వర్ర వెంకటరెడ్డి, తిరుమలగిరి(సాగర్), మండలం మాజీ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు, హాలియా పట్టణ ప్రధాన కార్యదర్శి దొరపల్లి వెంకటేశ్వర్లు, యనమల సత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, అబ్దుల్ హలీం, జలీల్, అంజద్ ఖాన్, షేక్ జానీ, మక్బూల్, గుంటక మధుసూదన్ రెడ్డి,మధు చారి, కిషోర్ నాయక్, గంగరాజు యాదవ్, కొట్టాల శీను, రావులపాటి ఎల్లయ్య, మద్దిమడుగు మార్కు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 19:



అనుముల మండలం హాలియా యూనిట్ లో జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని హాలియాలోని పెన్షనర్స్ భవనంలో పి. పాండరయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి పెన్షనర్స్ డే ప్రాముఖ్యత గురించి వివరించి సామాజిక సేవలో భాగంగా మా వంతుగా చేసిన సేవలు గురించి వివరించారు. అదే విధంగా పెన్షనర్లు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ హెచ్ ఎస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేస్తూ పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆస్పత్రిలలో నగదు రహిత వైద్యము అమలు చేసేందుకు ఉత్తర్వులను సాధించాలని రాష్ట్ర సంఘం ను కోరారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, దైవాజ్ఞ చారి, విజయకుమారి, బద్రి నాయక్ శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంఘం సభ్యులు వెంకట్ రెడ్డి, శ్రీశైలం, యుగంధర్ రెడ్డి, రామలింగయ్య, అనిమిరెడ్డి, కేశవరెడ్డి, ఉమాదేవి, కె ఎస్ ఎన్ రాజు, నాగిరెడ్డి, రవీందర్, దైవాజ్ఞ చారి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నుంచి చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు అశోక్ గౌడ్ సస్పెన్షన్

మర్రిగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఈ నెల 11న జరిగిన మేటిచందాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (తీళిళీ) పార్టీ అభ్యర్థిగా ఏరుకొండ అబ్బయ్యను పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నిలబెట్టారు. అయితే పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, అధికారిక అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి అభ్యర్థికి సహకరించడం వల్ల అబ్బయ్య ఓటమికి కారణమయ్యారనే ఆరోపణలతో చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ఐతగోని అశోక్ గౌడ్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న గ్రామంలో తీళిళీ పార్టీ నాయకులు, కార్యకర్తలు జనరల్ బాడీ సమావేశం నిర్వహించి, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన ఈ ఇద్దరిని పార్టీ నుంచి బహిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ తీర్మానాన్ని ఈరోజు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి గౌరవనీయులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ నియమాలను అతిక్రమించిన వారిని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించినందుకు చెరుకు లింగం గౌడ్ మరియు గ్రామశాఖ అధ్యక్షులు ఐతగోని అశోక్ గౌడ్‌లను తీళిళీ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్ రాపోలు



యాదగిరి మర్రిగూడ డిసెంబర్ 19 ప్రభాత వా

శ్రివన్నగూడ గ్రామ నూతన సర్పంచ్ రాపోలు యాదగిరి చేత లి.ది నూతన క్యాలెండర్‌ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ, లి.ది సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమం గ్రామంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ శుభ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రేయోభిలాషులు ఐతరాజు నర్సింహా, శ్రీను, రమేష్ రాఘవులు, గణేష్, హరీష్ తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అంతంపేటలో టీఆర్ఎస్ నుంచి పలువురు సస్పెండ్

మర్రిగూడ/గట్టుప్పల్, డిసెంబర్ 19: ప్రభాతవా

అ్తంతంపేట గ్రామంలో శుక్రవారం గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పలువురు వ్యక్తులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ గ్రామ శాఖ తీర్మానం చేసింది. గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీసుకున్న ఈ నిర్ణయం మేరకు, ఈరోజు నుంచి తీర్మానంలో పేర్కొన్న వ్యక్తులకు టీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని గ్రామ శాఖ స్పష్టం చేసింది. పార్టీ క్రమశిక్షణను కాపాడటం, వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు, ఐతరాజు హనుమంతు, మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయని వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో డి. శంకర్ ప్రధాన కార్యదర్శి, ఏ. జబ్బర్ లాల్ (ఉపసర్పంచ్), ఆంగోతు రవి నాయక్ ఐదో వార్డ్ మెంబర్, తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం వార్డు మెంబర్లకు ఘన సన్మానం

మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 19 ప్రభాతవా

గ్రాామపంచాయతీ ఎన్నికల్లో తెరటుపల్లి, వెల్మకన్నె గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సిపిఎం వార్డు మెంబర్లను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ, తెరటుపల్లి, వెల్మకన్నె గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతూ ప్రజలకు స్ఫూర్తిదాయకమైన పాలన అందించాలని సూచించారు. తెరటుపల్లి గ్రామంలో సర్పంచ్‌ను, అలాగే తెరటుపల్లి, వెల్మకన్నె గ్రామాల్లో వార్డు మెంబర్లను గెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, టేకుమట్ల కృష్ణ, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు, పెదగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లు బండ నరేందర్, నాగమణి, టేకుమట్ల కృష్ణ, వల్లూరి శ్రీశైలం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పేరు మార్పును వెంటనే ఉపసంహరించుకోవాలి




మర్రిగూడ మండలం, డిసెంబర్ 19 ప్రభాత వార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (లీబివిళినిబిళీ) చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో "వికసిత్ భారత్ – జీ రామ్ జీ" అనే పేరును పెట్టడాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ పేదలు, కూలీలకు జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా స్వాతంత్ర్య పోరాట విలువలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది గ్రామీణ కూలీలు ఉపాధి పొందుతున్నారని, ఈ పథకాన్ని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం పేరు మార్చడం ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకుతోనే సర్పంచుల ఎంపిక సాధ్యమైంది

మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 19 ప్రభాతవా



న్తల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ సర్పంచుల ఎంపిక తెలుగుదేశం పార్టీ (టీడీపీ) బలమైన ఓటు బ్యాంకు ద్వారానే సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోసుకొండ వెంకటేష్ స్పష్టం చేశారు. గ్రామాల వారిగా అభివృద్ధికి కట్టుబడి పనిచేసే అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇచ్చిందని, అందువల్లే 105 మంది సర్పంచులు అఖండ విజయాన్ని సాధించగలిగారని ఆయన తెలిపారు. పార్టీ ప్రత్యక్షంగా పోటీ చేయకపోయినా, స్పష్టమైన ఓటు బ్యాంకు ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభావం ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా సంక్షేమానికి కృషి చేసే అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తూ గెలిపించుకుంటామని గోసుకొండ వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అనుకూల గ్రామాల్లో టీడీపీ అభ్యర్థులు ప్రత్యక్షంగా బరిలోకి దిగుతారని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ లేదని విమర్శించినవారే, ఈ ఎన్నికల్లో టీడీపీ మద్దతుతో గెలుపొందారని, దీని ద్వారా ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు ఉన్నారన్న విషయం మరోసారి నిరూపితమైందన్నారు. నాయకత్వం లేకపోయినా, పార్టీ ప్రతిష్ఠను కాపాడుతూ కార్యకర్తలు అండగా నిలిచారని ప్రశంసించారు. మునుగోడు నియోజకవర్గంలో ఒక సర్పంచ్, ఒక ఉపసర్పంచ్, పది మంది వార్డు మెంబర్లు తెలుగుదేశం పార్టీ తరఫున గెలుపొందారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బరిలోకి దిగి అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని గోసుకొండ వెంకటేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## గట్టుప్పల్ మండలంలో ఉపసర్పంచ్లు వీరే!

మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 19 ప్రభాతవా

గ్తట్టుప్పల్ మండలంలోని 7 గ్రామ పంచాయతీల్లో ఉపసర్పంచుల ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యింది. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపసర్పంచులుగా కింది వారు ఎన్నికైనట్లు ఎంపీడీఓ వసంతలక్ష్మి తెలిపారు. గట్టుప్పల్ – కమ్మం లక్ష్మ య్యకమ్మగూడెం – గోలి ప్రసాద్ నామాపురం – కంచుకట్ల సుదర్శన్ శేరిగూడెం – ముడిగ అరు ఐతేరట్పల్లి – బొట్టు శివకుమార్ వెల్మకన్నె – గంగనబోయిన మహేశ్ అంతంపేట – అంబోత్ శార దనూతనంగా ఎన్నికైన ఉపసర్పంచులకు గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని అధికారులు సూచించారు.




## మర్రిగూడ ఉపసర్పంచిగా రమేశ్

మర్రిగూడ డిసెంబర్ 19 ప్రభాతవా



మ్తర్రిగూడ గ్రామ పంచాయతీ ఉపసర్పంచిగా ఐదో వార్డు సభ్యుడు మహేశ్వరం రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా కొలువుదీరిన పాలకవర్గ సమావేశంలో వార్డు సభ్యులంతా కలిసి ఆయనను ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన వార్డు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచి సహకారం, వార్డు సభ్యుల సమన్వయంతో గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎరుగండ్లపల్లి ఉపసర్పంచిగా కిష్టమ్మ

మర్రిగూడ డిసెంబర్ 19 ప్రభాతవా



ఎ్తరుగండ్లపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచిగా చామకూర కిష్టమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా కొలువుదీరిన గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశంలో వార్డు సభ్యులంతా కలిసి ఆమెను ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చామకూర కిష్టమ్మ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని, ముఖ్యంగా గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు.

## మేటి చందాపురం ఉప సర్పంచిగా వేణుగోపాల్ రెడ్డి



మర్రిగూడ డిసెంబర్ 19 ప్రభాతవా

మ్తేటి చందాపురం గ్రామంలో నూతన పాలకవర్గం కొలువుదీరింది. గ్రామ పంచాయతీ ఉప సర్పంచిగా మూడో వార్డు సభ్యుడు కుంభం వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులంతా కలిసి ఆయనను ఉప సర్పంచిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నుంచి వర్రె సింహాద్రి సస్పెన్షన్

మర్రిగూడ/మునుగోడు డిసెంబర్ 18ప్రభాతవా



గ్తుండ్లోరిగూడెం గ్రామంలో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా వ్యవహరించినందుకు 6వ వార్డు సభ్యుడు వర్రె సింహాద్రిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ గ్రామ అధ్యక్షుడు బోల్లం మహేష్ తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 6వ వార్డు సభ్యుడిగా ఎన్నికైన వర్రె సింహాద్రి, పార్టీ ఆదేశాలను పట్టించుకోకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థిని ఉప సర్పంచ్‌గా గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని పార్టీ తీవ్రంగా పరిగణించినట్లు పేర్కొన్న మండల కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు సింహాద్రిపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఉద్రిక్తతల మధ్య కట్టంగూర్ ఉపసర్పంచ్ ఎన్నిక

ఎన్నిక సమావేశంలో వార్డు సభ్యుల తోపులాట..

కట్టంగూర్ ఉప సర్పంచ్ గా గుండు రాంబాబు ఎన్నిక..





**కట్టంగూర్ డిసెంబర్ 19, ప్రభాతవార్త** కట్టంగూరు గ్రామపంచాయతీలో శుక్రవారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నిక ఉద్రిక్తత, ఆందోళనల నడుమ జరిగింది. కట్టంగూరు గ్రామపంచాయతీలో 14 మంది వార్డు సభ్యులు ఉండగా ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఏడుగురు సభ్యులు కాంగ్రెస్ రెబల్,టిఆర్ఎస్, బిజెపిల తరఫున ఏడుగురు వార్డు సభ్యులు గెలుపొందారు. అదే రోజు జరగాల్సిన ఉప సర్పంచ్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. మరుసటి రోజు ఈ నెల 12న ఎన్నిక నిర్వహణ సమావేశం ఏర్పాటు చేసిన సభ్యులు ఎవరు హాజరు కాక పోవడంతో ఉపసర్పంచ్ ఎన్నిక 19 కి వాయిదా పడింది. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. సమావేశానికి సర్పంచ్ తో పాటు 14 మంది వార్డు సభ్యులు హాజరయ్యారు. అధికారులు ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహిస్తుండగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఒకరినొకరు నెట్టి వేసుకున్నారు. దీంతో సమావేశంలో గందరగోళం చోటుచేసుకుంది. సమావేశ హాల నుండి అరుపులు సమావేశ హాల నుండి అరుపులు, కేకలు వినిపించడంతో ఒక దశలో లోపల ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. కేకలు వినిపించడంతో ఈ క్రమంలో అధికారులను కూడా తోసి వేసినట్లు తెలిసింది. ఉప సర్పంచ్ అభ్యర్థిగా 8వ వార్డుకు చెందిన గుండు రాంబాబు ఎన్నుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడుగురు వార్డు సభ్యులు చేతులెత్తి మద్దతు ప్రకటించారు. రాంబాబు తో కలిపి 8 మంది మెజార్టీ కోరం సభ్యులు మద్దతు తెలపడంతో గుండు రాంబాబు ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, మండల విద్యాధికారి అంబటి అంజయ్య తెలిపారు. సమావేశంలో జరిగిన తోపులాటలో నాలుగో వార్డు సభ్యురాలు ఏకుల సుజాత స్వల్పంగా గాయపడడంతో 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శాలిగౌరారం రూరల్ సిఐ కొండల్ రెడ్డి, కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ ఆధ్వర్యంలో కట్టంగూర్ గ్రామపంచాయతీ వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కాంగ్రెస్ నాయకులు,

మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహయాదవ్



**కట్టంగూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త,** స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు సుంకరబోయిన నర్సింహ ఆరోపించారు. శుక్రవారం కట్టంగూర్ ఉప సర్పంచ్ ఎన్నిక ఘర్షణ ఉద్రిక్తతల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్యానెల్ లో గెలుపొందిన వార్డు సభ్యుని గత మూడు రోజుల కింద ఎమ్మెల్యే బెదిరించి తీసుకెళ్లారని ఆయన ఆరోపించారు. ప్రజా అభిప్రాయాన్ని విస్మరించి తమ సభ్యులపై దౌర్జన్యంగా వ్యవహరించారన్నారు. స్థానిక ఎస్సై తమ వార్డు సభ్యులపై మహిళలని చూడకుండా దురుసుగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇట్టి విషయాల్ని హైకమండ్ దృష్టికి తీసుకెళ్తామని, కాంగ్రెస్ కార్యకర్తలు అధిష్టానం నిర్ణయం మేరకు సమిష్టిగా ఎమ్మెల్యేను గెలిపించారని ఆ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టి లో ఉంచుకోకుండా ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తు న్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. స్థానిక పోలీసులపై ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో పలు పార్టీలకు చెందిన నాయకులు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, చెరుకు యాదగిరి, పెద్ది బాల నర్సింహ గౌడ్, ముక్కామల శేఖర్, కోమటి భాస్కర్ తోపాటు వార్డు సభ్యులు ఉన్నారు.

## నాలుగో వార్డ్ అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 19



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ సంతోష్ నగర్ లో ఉన్న అంగన్వాడి తొమ్మిదవ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ సందర్శించారు ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రాన్ని విజిట్ చేశారు ఈ సందర్భంగా ఆమె అంగన్ వాడి కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించారు మన తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు సమయానికి అన్ని రకాలుగా అందేలా చూడాలని అంగన్వాడీ టీచర్ ఆయాలకు సూచించారు చిన్నారులకు చదువుతోపాటు ఆటలు పాటలు నేర్పుతూ సమగ్ర అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని సూచించారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు ఆరోగ్యం విద్యాబుద్ధులు బలపడతాయని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ. టీచర్ కమల. ఆయా. లలిత ఉన్నారు

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాస్ సేవా సమితి ఫౌండేషన్, హైదరాబాద్ వారి సౌజన్యంతో సమకూర్చిన క్రీడా దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ రమాదేవి చేతులమీదుగా విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులందరికీ దాస్ సేవా సమితి ఫౌండేషన్ చైర్పర్సన్ గాయిత్రి ఉచితంగా క్రీడా దుస్తులు అందజేయడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకరించిన పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చెన్నూరు నర్సింగరావు, ఆంగ్ల ఉపాధ్యాయుడు పనకంటి వెంకట్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మసరం శ్రీనివాస్, పనకంటి వెంకట్ రావు, అప్జల్ షరీఫ్, ఉప్పల పద్మ, గుత్త రాంరెడ్డి, సల్ల వెంకట్ రమణ, జిల్లోజ్ వెంకటేశ్వర్లు, కాసరాజు ప్రణయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.






## ఎన్నికలలో ఓడిన ప్రజల మధ్యనే ఉండాలి

**చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



నాయకుడు ఎన్నికల్లో ఓడిన ప్రజల మధ్యనే ఉండాలని తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సంజయ్ దాస్ అన్నారు. మండలంలోని నేరడ గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 830 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచిన సంఘం ఉద్యమకారుడు వీరమల్ల అరుణ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజా అభిమానంతో పోటీ చేసి, రూపాయి ఖర్చు చేయకుండా, మద్యం పంపిణీ చేయకుండా 830 ఓట్లు సాధించి నేటి యువతకు, కొత్త తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. భవిష్యత్తులో ప్రజాప్రతినిధి అవుతాడని, తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో అపజయం సాధించిన ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అరుణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు జోగు లింగస్వామి, వెల్దుర్తి రాజు, మణికంఠ, మచ్చేందర్ తదితరులు ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ ను తొలగించాలని వినతి

**చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు శివనేనిగూడెం గ్రామంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను తొలగించాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. ఈ డంపింగ్ యార్డ్ వలన గ్రామంలోని ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, తక్షణమే చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యం కాపాడాలని వినతి ద్వారా కోరారు.

## ఈనాడు విలేఖరి తాళ్లూరి వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**శాలిగౌరారం ప్రభాతవార్త డిసెంబర్ 19** శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఈనాడు విలేకరి తాళ్లూరి వెంకన్న .. అకాల మరణం విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం , వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తల్లూరి వెంకన్న కుటుంబానికి 20.000/( ఇరువై వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు అలాగే వారి పిల్లల చదువులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారువెంకన్న మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని పేర్కొన్న ఎమ్మెల్యే ,ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.



# ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. డిసెంబర్ 19** ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖలు, లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత, నిర్ధారణ, బ్యాంకు ఖాతాల ధ్రువీకరణ వంటి అన్ని దశలను సమయ పాలనతో పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, ఆధార్ సీడింగ్ సమస్యల వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా లీడ్ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 50 శాతం దరఖాస్తులు పూర్తిచేసిన మండలాలు 100 పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఎం ఈ ఓ లకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు . జిల్లాలో 6 శాతం ఉన్న స్కాలర్షిప్ దరఖాస్తులను 60 పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కు అభినందనలు తెలియజేశారని, ఇది అందరి సమిష్టి కృషి అని తెలిపారు. 100 దరఖాస్తులు పూర్తిచేసిన తిరుమలగిరి సాగర్ ఎం ఈ ఓ ను కలెక్టర్ అభినందించారు. విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు విద్యాసంస్థల స్థాయిలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు స్కాలర్షిప్లకు దూరం కాకుండా పర్యవేక్షణ చేసి స్కాలర్షిప్ అందే విధంగా చూడాలని అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శశికళ లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రామిక్, తదితరులు ఉన్నారు.




# ఉత్సాహంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**నల్గొండ రూరల్ డిసెంబర్ 19, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ మైనార్టీల గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలో 3వ జిల్లా స్థాయి ఆటలు మరియు క్రీడల పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నల్గొండ పట్టణంలోని ఎస్ఎల్బీసీ లో గల టిజిఎంఆర్ బాలుర పాఠశాల వేదికగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా సంబరాలు డిసెంబర్ 19 నుండి డిసెంబర్ 21, 2025 వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. "మార్లో అప్నీ బాజీ"అనే నినాదంతో జరుగుతున్న ఈ పోటీలలో జిల్లా నలుమూల నుండి మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెతికి తీయడానికి వారిలో శారీరక దారుఢ్యాన్ని మరియు పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ఈ ఖీవీ జోష్ఖీ వేదికగా నిలుస్తుంది. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని, ఈ పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ సెక్రటరీ ఎం ఏ ఖయ్యూం ఇచ్చేశారు. గౌరవ అతిథులుగా ఆర్. ఎల్. సి. జి. శ్రీకాంత్, అధికారులు ప్రభు, మరియు అబ్దుల్ హమీద్, డీపీసి సురేష్ పాల్గొన్నారు. వీరితోపాటు ప్రత్యేక అతిథిగా ఏపి ఖాన్, మరియు హాషం హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ క్రీడా పోటీల నిర్వహణలో వేణుగోపాల్ ఆతిధ్య పాఠశాల ప్రిన్సిపాల్ మరియు వివిధ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, మునీర్, వెంకటరెడ్డి, ఫారుక్ శ్రీనివాస్, వినోద్, ఉమా మరియు బాలకృష్ణ తదితరులు పర్యవేక్షించారు. డిసెంబర్ 19 నుండి 21 వరకు జరిగే ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటనున్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రమశిక్షణ మరియు పట్టుదలతో ఆడి గెలవాలని పిలుపునిచ్చారు. "మార్లో అప్నీ బాజీ" అనే స్పూర్తితో విద్యార్థులు క్రీడా స్పూర్తిని చాటాలని కోరారు. మొదటిరోజు జరిగిన వివిధ క్రీడల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు ఈ వేడుకలో పాఠశాల ప్రాంగణం క్రీడాకారులతో కోలహాలంగా సందడిగా మారింది.

# నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులను సన్మానించిన టీఎన్జీవోఎస్ అధ్యక్షులు నాగిళ్ల మురళి కార్యదర్శి శేఖర్ రెడ్డి



**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 19** శుక్రవారం రోజు టీఎన్జీవోస్ జిల్లా నాయకులు ఎన్డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులైన బోళ్ళ జ్ఞానలత వెంకట్ రెడ్డి కొప్పోలు సర్పంచ్ గా గెలిచిన సందర్భముగా మరియు కంకణాల గూడెం పాశం సునంద సంపత్రెడ్డి ,సందీప్ రెడ్డి ఆరెగూడెం సర్పంచిగా గెలిచిన సిద్ధి వెంకన్న ని గోదోరి గూడెం సర్పంచ్ గా గెలిచిన నామా చక్రవర్తి నీ ఎన్డీసీఎంఎస్ ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచులను సన్మానించడం జరిగింది ఎండి సి ఎం ఎస్ మాజీ అధ్యక్షులైన బోళ్ళ వెంకట్ రెడ్డి ప్రజా సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ ప్రజలకు సేవ చేస్తూ తన రాజకీయ లక్ష్యాన్ని ఛేదించు కుంటూ ముందుకు సాగుతున్న యువ నాయకుడు బోలా వెంకట్ రెడ్డి కి టీఎన్జీవోస్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముందు ముందు పెద్ద పెద్ద పదవులను పొందాలని భగవంతుని కోరుతూ టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షుడు నాగిళ్ళ మురళి కార్యదర్శి శేఖర్ రెడ్డి నల్గొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్ ఆంజనేయులు మనోజ్ ప్రదీప్ భాస్కర్ శ్రీను ఆకునూరు లక్ష్మయ్య రణధీర్ సత్యనారాయణ రవినాయక్ సైదులు నాయక్ సునీత రెబెకా రాజశేఖర్ మరియు తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

# మొబైల్ యాప్‌తో యూరియా బుకింగ్

### ....ఏఓ శ్రావణ కుమారి



**చింతపల్లి డిశంబర్ 19 ప్రభాత వార్త :** మొబైల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేకుండా. రైతులు వారికి అవసరం అయిన యూరియాను నేటి నుండి నుంచి ఆన్లైన్ యాప్ ద్వారా బుక్ చేసుకొని తీసుకోవచ్చని తెలిపారు. రైతులు వారికి ఉన్న సాగుభూమి ప్రకారం యూరియా తీసుకునే వేసులు బాటు కలిపిస్తుందన్నారు..కౌలు రైతులు భూమి యజమాని వివరాలు నమోదు చేసి తద్వారా యూరియా పొందవచ్చున్నారు. రైతులు తమ ఇంటి నుంచే మొబైల్ లో యాప్ ద్వారా తమకు కావలసిన యూరియా ను బుక్ చేసుకోని రైతులు యాప్ లో తమకు నచ్చిన డీలర్ ని ఎంచుకుని బుక్ చేసుకునే అవకాశం ఇచ్చిందన్నారు.. బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుందని ఐడి తో పాటు, రైతు పాసుబుక్, ఆధార్ తీసుకుని బుక్ చేసుకున్న డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చని తెలిపారు. మొబైల్ లో ప్లే స్టోర్ నుంచి యూరియా యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ లో రైతు పాసుబుక్ నంబర్ నమోదు చేస్తే ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నంబర్ కి ఓటిపి వస్తుంది. దీనిని నమోదు చేసిన తర్వాత రైతుల భూమి విస్తీర్ణం, పంటల సాగు వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా బుక్ చేసుకోవచ్చు అనేది కనిపిస్తుందన్నారు. యూరియా బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉన్నా, సందేహాలు ఉన్నా ..స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చుని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనో కోరారు.

# ఎమ్మెల్యే వీరేశంను విమర్శించడం సరికాదు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య



**కట్టంగూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త** కట్టంగూర్ ఉపసర్పంచ్ ఎన్నికల సందర్భంగా మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను విమర్శించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కట్టంగూరులో ఆయన మండల కేంద్రంలో వార్డు సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఉప సర్పంచ్ ఎన్నికలలో ఎమ్మెల్యే వీరేశం జోక్యం లేకున్నా విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ పాత కొత్త కాంగ్రెస్ అంటూ పార్టీలో విభేదాలను సృష్టిస్తూ పార్టీకి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సుంకరబోయిన నర్సింహతో పాటు మరికొంత మంది పై అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గద్దపాటి దానయ్య, మర్రి రాజరత్నం, బోయపల్లి ఎల్లయ్య, పొడిచేటి సైదులు గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, కోమటి దశరథ, ఎరుకల సైదులు, కొంపెల్లి సైదులు తదితరులు ఉన్నారు.

# సిపిఎం పార్టీ వార్డు మెంబర్లుగా గెలిచిన వ్యక్తులను సన్మానించిన నకిరేకల్ సిపిఎం మండల కమిటీ

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 19** నకిరేకల్ మండలంలో వివిధ గ్రామాలలో ఈనెల 11 వ తారీకు నాడు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వార్డు మెంబర్లుగా పోటీ చేసి గెలిచిన వ్యక్తులను సిపిఎం పార్టీ నకిరేకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవనములో వారిని సన్మానించడం జరిగినది ఎన్నికలలో గెలిచిన గ్రామాల వార్డ్ మెంబర్లు చందుపట్ల గ్రామంలో సాబాదు ఇందిరమ్మ. తాటికల్లు గ్రామములో కాడింగుల యాదయ్య. నెల్లిబండ గ్రామములో బొడ్డుపల్లి లక్ష్మీనరసయ్య. మరోరు గ్రామంలో పోగుల సతీష్. కడపర్తి గ్రామములో భూపతి రమాదేవి. నడిగూడెం గ్రామంలో రాచకొండ ధనలక్ష్మి రాచకొండ భాస్కర్. ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి పార్టీ మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్ టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు. పార్టీ మండల కమిటీ సభ్యురాలు చెన్న బోయిన నాగమణి. బండమీది ఎల్లయ్య. కడపర్తి శాఖ కార్యదర్శి రామచంద్రయ్య శాఖ సభ్యుడు భూపతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# కలెక్టర్ల చేతుల్లోకి డీసీసీబీ పగ్గాలు

### పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీల నియామకంపై ఆర్‌సీసీ ఉత్తర్వులు

### జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పాలకవర్గాలకు భారీ షాక్....

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** రాష్ట్రంలో సహకార రంగంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటివరకు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నడుస్తున్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీలు) ఇకపై అధికారుల నియంత్రణలోకి వెళ్లనున్నాయి. రాష్ట్ర కోఆపరేటివ్ అండ్ రిజిస్ట్రార్ కమిషనర్ (ఆర్‌సీసీ) ఉత్తర్వుల మేరకు ప్రతి డీసీసీబీకి పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీలను నియమిస్తూ ఆదేశాలు జారీ కావడంతో, పాలకవర్గాల పదవీకాలానికి తెరపడినట్లైంది. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 107 సహకార సంఘాలు కొనసాగుతున్నాయి.

### కలెక్టర్‌నే కీలక అధికారం..

తాజా ఉత్తర్వుల ప్రకారం, ఆయా జిల్లాల కలెక్టర్లు లేదా వారి ఆధీనంలో ఉన్న సీనియర్ అధికారులు పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీలకు ఛైర్మన్‌లుగా వ్యవహరించనున్నారు. బ్యాంకుల రోజువారీ లావాదేవీలు, ఆర్థిక నిర్ణయాలు, పరిపాలనా అంశాలన్నీ ఇకపై అధికారుల పర్యవేక్షణలోనే సాగనున్నాయి.

### పాలకవర్గాలకు ఝలక్..

డీసీసీబీల పాలకవర్గాల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, వివిధ కారణాలతో వాటిని వాయిదా వేస్తూ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటివరకు బ్యాంకులపై పట్టు సాధించిన రాజకీయ నేతలకు ఇది భారీ ఎదురుదెబ్బగా మారింది. అనేక జిల్లాల్లో సహకార బ్యాంకులు రాజకీయ కేంద్రాలుగా మారిన నేపథ్యంలో, ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### త్వరలో ప్రాథమిక సహకార సంఘాలకూ ఇదే దారి?

డీసీసీబీలతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్) కూడా త్వరలో ఇదే బాట పట్టే అవకాశముందని సమాచారం. ఎన్నికలు జరిగే వరకు సహకార వ్యవస్థ మొత్తాన్ని అధికారుల నియంత్రణలో ఉంచాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి.

### రైతులకు ఉపయోగమా? నష్టమా?..

సహకార బ్యాంకులు రైతులకు రుణాలు, పంటల కొనుగోలు, ఎరువులు–విత్తనాల పంపిణీ వంటి కీలక సేవలు అందిస్తున్నాయి. అధికారుల పాలన వల్ల పారదర్శకత పెరుగుతుందని ఒక వర్గం అభిప్రాయపడుతుండగా, మరోవైపు స్థానిక అవసరాలపై అవగాహన తగ్గి నిర్ణయాలు ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని సహకార నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### భవిష్యత్తు ఏంటి?..

ప్రభుత్వం ఎన్నికల తేదీలపై స్పష్టత ఇవ్వని నేపథ్యంలో, ఈ పర్సన్ ఇన్‌ఛార్జ్ పాలన ఎంతకాలం కొనసాగుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. సహకార రంగాన్ని సంస్కరించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది తొలి అడుగుగా మారుతుందా? లేక రాజకీయ నియంత్రణ మార్పుకే పరిమితమవుతుందా? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది.




## అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం

భువనగిరి రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త:



ఇంటర్నేషనల్ వైశ్యాస్ ఫెడరేషన్ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో అమావాస్యను పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి హనుమంతరావు, సభ్యులు చెన్న లక్ష్మణ్, కృష్ణమూర్తి, అశోక్, బుస శ్రీనివాస్, కరుణాసాగర్, రుక్కయ్య, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలుపొందిన విజేతలు వీరే...

గుండాల డిసెంబర్ 19 ప్రభాతవార్త :



















ఇటీవల మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో 10 మంది కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు, 10 మంది బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్లుగా గెలుపొందారు. కాంగ్రెస్ బలపరిచిన మద్దతుతో గెలుపొందిన సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి. గుండాలలో దేవనబోయిన అయిలయ్య, బుర్జుబావిలో వల్లాల రమేశ్, సీతారాంపురంలో కాలి పద్మ, మరిపడగలో గూడెపు కుమార్, వస్తాకొండూరులో లింగాల అనిల్ కుమార్, నూనెగూడెం లో మద్దెపురం కొండమ్మ, కొమ్మాయిపల్లి లోతాం ద్రనారాయణ స్వామి, రామారంలో మచ్చ నాగిరెడ్డి, బండకొత్త పల్లి గద్వాలఉపేందర్, బీఆర్ఎస్ నుంచి పాచిల్ల గ్రామంలో అల్లంశెట్టి మహేశ్, వంగాలలో చిప్పలపల్లి యాదమ్మ, తుర్కలషాపురం లో కునగళ్ల లిల్లి గణేష్ ,అంబాలలో జక్కు లరాణమ్మ యాదయ్య, సుద్దాల లో గడ్డమీది మహోదయ్, మాసానపల్లి లోపంగ జయసుధ, పెద్దపడిశాలలో రణమల్ల అనిత, బ్రాహ్మణపల్లిలో ఆలకుంట్ల

సుధాకర్, అనంతారంలో పెండ్యాల వినోద కుమార్, వెల్మజాలలో కుర్మిల్ల కవిత లు సర్పంచులుగా గెలుపొందారు.గెలుపొందిన ఉపసర్పంచ్లు వీరే...ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గుండాల మండలంలో ఎంపికైన ఉప సర్పంచ్ వివరాలు ఇలా ఉన్నాయి. గుండాల

ఉప సర్పంచ్ గా ఆవుల సాయిప్రసాద్ (కాంగ్రెస్), నూనెగూడెం అండెం ప్రశాంత్రెడ్డి (కాంగ్రెస్), తుర్కరషాపురం పురుగులసరిత (బీఆర్ఎస్), సీతారాంపురం పాలడుగు నరేశ్ (కాంగ్రెస్), సుద్దాల కాసం నగేశ్ (బీఆర్ఎస్), వెల్మజాల కచ్చిగల్ల మహేందర్ (కాంగ్రెస్), వం గాల లో జటంగి రాజు (బీఆర్ఎస్), అంబాల ప్రశాంత్ (బీఆర్ఎస్), మాసాన్ పల్లి లో పాలడుగు దేవ (బీఆర్ఎస్), బ్రాహ్మణపల్లి పూల పెద్దిరాజు (బీఆర్ ఎస్), అనంతారం గడ్డం సంపత్ కుమార్ (కాంగ్రెస్), గంగాపురం చంద్రగిరి వెంకటయ్య (కాంగ్రెస్), మర్రిపడగ చొప్పరి సోమన్న (బీఆర్ఎస్), పెద్దపడిశా లమట్టగ్నజ్జమల్లేశం (బీఆర్ఎస్), రామారంలో ఎలగందుల నవీన్ (కాం గ్రెస్), వస్తా కొండూరులో శెట్టిపల్లి పరుష రాములు (బీఆర్ఎస్), బుర్జు బావి గ్రామంలో గానుగుల బాలరాజు, కొమ్మాయిపల్లి లో దాసగాని కొమురయ్య (బీఆర్ఎస్), బండకొత్తపల్లిలో తీ ప్రపోటీ నెలకొన్నది. ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది.

## వైన్స్ తరలించాలని కాలనీవాసుల నిరసన

భువనగిరి రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త:



పట్టణ కేంద్రంలోని మీనా నగర్ వెళ్ళు దారికి రెండు వైపులా ఒకవైపు పాత ఇనుప సామాను దుకాణం, మరొక పక్క శ్రీ రేణుక ఎల్లమ్మ వైన్స్, బార్ ఉండడంవల్ల కాలనీ ప్రజలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటిని వెంటనే తొలగించాలని కాలనీవాసులు వైన్స్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్, పడమటి జగన్మోహన్ రెడ్డి,బండారి బాలరాజ్, తంగళ్ళపల్లి లక్ష్మణాచారి, మల్యాల వేణుమాధవ్,ఎల్లేటి శివ రెడ్డి, ఎం పాల బుచ్చిరెడ్డి, పెన్నం వెంకటేష్, పోత్నక్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసమే వైద్య శిబిరం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 19 పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసమే వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శుక్రవారం నాడు నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారు, పారిశుధ్య నిర్వహణలో కార్మికుల సేవలు మరువలేనివని, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ ఛైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ వైస్ ఛైర్మన్ ఉమారాణి కృష్ణమూర్తి కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ గడ్డం స్వామి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ గౌడ్ సైదులు గౌడ్ స్థానిక కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## భక్తీ శ్రద్ధలతో అయ్యప్ప పడి పూజ.

మోత్కూర్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం మోత్కూర్ హర్షవర్ధన్ కన్నెస్వామి ,ప్రదీప్ శర్మ గురు స్వామి లు అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడి పూజను నిర్వహించారు. గణపతి,సుబ్రహ్మణ్యం, లక్ష్మీ దేవి,అయ్యప్ప స్వామిలకు అష్టోత్తరాలతో పూజలు జరిపారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో,గంధం, విభూతి, పసుపు,కుంకుమ లతో పూలతో అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప మాలదారులకు, భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. గురుస్వామి మజ్జిగ మధుసూదన్ రెడ్డి , స్వాములు సూదగాని పాండు, ఆరాని శేఖర్, బాసోజు లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్,జిల్లా కనకరత్నం, పట్టూరి శివ, బిసు రాంబాబు,శ్రీనివాస్ రెడ్డి, అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.



## సదరం క్యాంపు ఏర్పాటు పట్ల హర్షం

**మిర్యాలగూడ, డిసెంబర్ 19. ప్రభాతవార్త:.**



వికలాంగులకు వికలత్వ ధృవీ కరణ పత్రం జారీ చేసేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) ప్రత్యేక చొరవతో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో సదరం క్యాంప్ ఏర్పాటు చేయడానికి సన్నద్ధం పట్ల తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వహా కఅధ్యక్షులు అహ్మద్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాకు జిల్లా కేంద్ర హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన సదరం క్యాంపు వల్ల వికలాంగులు అసౌకర్యానికి గురి అవుతున్నట్లు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల దృష్టికి తీసుకువెళ్లిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి సదరం క్యాంప్ ఏర్పాట్లకు ప్రభుత్వం సన్నద్ధత వ్యక్తం చేసిందని దీంతో వికలాంగులు 26 రకాల దృ వపత్రాలు పొందేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘాల నాయకులు మదన్ నాయక్, వల్లపు దాస్ శీను, వజ్రగిరి విజయ్, సురేష్, సైదులు, మల్లయ్య, గోవిందయ్య చారి, గఫూర్ ఖలీమ్ తదితరులున్నారు.

## ప్రజా సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయండి.

**ముత్తినేని వీరయ్య.**



**మిర్యాలగూడ, డిసెంబర్ 19. ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మండలంలోని తుంగపాడు గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బెడుదూరు వెంకట్ రెడ్డి ని కలిసి ముత్తినేని వీరయ్య మాధవి దంపతులు పూలమాలలు, శాలు వాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని పదవిగా కాకుండా ప్రజాసేవగా భావించి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించాలాన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కంచుగంట్ల లింగయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ శాగం కరుణాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, మన్మథ రెడ్డి, రెమడాల శ్రీనివాస్, ఆశీర్వాదం, మోనిక, ప్రమీల తదితరులున్నారు.

## నూతన సర్పంచ్ ఎలికట్టే భరత్, సందీప్ లకు సన్మానం



**వేములపల్లి , డిసెంబర్ 20 ప్రభాత వార్త** స్థానిక సర్పంచ్ ఎన్నికలలో మండలంలోని ఆమనగళ్లు, లక్ష్మిదేవి గూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్దులు ఎలికట్టె భారత్, సందీప్ లు, వార్డు సభ్యులు అత్యధిక మెజారిటీ తో విజయం సాధించిన సందర్భంగా,స్థానిక క్యాంపు కార్యా లయం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో, ప్రజా పాలనలో పేదలకు, బడుగు బలహీన వర్గాలకు, ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా, ప్రతి పేద వాడికి సొంతింటికల నెరవేరెలా,ప్రజా ప్రభుత్వానికి వన్నె తెచ్చేలా నూతన సర్పంచ్ లు పనిచేయాలని మాట్లాడారు. కార్యక్రమం లో వారి వెంటసీనియర్ కాంగ్రెస్ నాయకులు మొదలగు వారున్నారు.

## సర్పంచ్ బెజ్జం సాయికి ఘన సన్మానం

**మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

దామరచర్ల మండలం దిలావర్పూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బెజ్జం సాయి ని శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి



ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మిర్యాలగూడ ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్, డాక్టర్ జాడి రాజు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, మండల అధ్యక్షులు జక్క నాగరాజు, పగిడిపల్లి గంగాధర్ తదితరులు పూలమాలలు శాలువాలు కప్పి సన్మానించి అంబేద్కర్ చిత్ర పటాన్ని బహుకరించారు. గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక సమానత్వం దిశగా తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ సాయి పేర్కొన్నారు.

## గుండ్రాంపల్లి-పెద్దకాపర్తిలో ఉపసర్పంచ్‌ల ఎన్నిక

**చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**



ఆకుల కృష్ణ
ఉపసర్పంచ్, గుండ్రాంపల్లి



ఓర్సు సైదులు
ఉపసర్పంచ్, పెద్దకాపర్తి

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్‌ల ఎన్నికలను అధికారులు శుక్రవారం నిర్వహించారు. గుండ్రాంపల్లి గ్రామ పంచాయతీలో మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, బీజేపీ 3 వార్డుల్లో విజయం సాధించాయి. అయితే ఉపసర్పంచ్ ఎన్నికకు అవసరమైన కోరం ఏ పార్టీకి లేకపోవడంతో, బీజేపీ మద్దతుతో ఐదో వార్డు సభ్యుడిగా గెలుపొందిన ఆకుల కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన ఆరుగురు వార్డు సభ్యులు ఆయనకు మద్దతు ప్రకటించగా, ఆకుల కృష్ణను ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అలాగే పెద్దకాపర్తి గ్రామ పంచాయతీలో 12వ వార్డు సభ్యుడు ఓర్సు సైదులు కాంగ్రెస్ పార్టీమద్దతుతో ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను ప్రత్యేకాధికారులు మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్, ఎంపీవో కోటేశ్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## అయ్యప్ప సన్నిధిలో అన్నదానం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 19** నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిష్టగా మాల ధరించి నియమాలను పాటిస్తూ దీక్షలో ఉన్న ఆంజనేయ స్వామి మరియు అయ్యప్ప మాల ధరలకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు కమిటీగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు దాతలు ఆర్థిక సహాయ సహకారాలను అందించి అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్నారు. గురువారం అన్నప్రసాద కమిటీ సభ్యులు బూరుగు సంతోష్ దంపతులు మాల ధరులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ బెల్లీ వెంకటేశ్వర్లు గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారి కుమారుడితో స్వామికి నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు. అనంతరం మాలధరులు ఇరుముడి కట్టుకొని శబరిమలకు పయన మయ్యారు. అన్నదాతలను ఆలయ చైర్మన్ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో చిట్యాల రవికుమార్ వీసం బాలరాజు పెరుమాళ్ళ రవి పుల్లెంల శ్రీనివాస్, పరిపాటి యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాన కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మాల ధరలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త



## త్వరలో డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం

**చెత్త తరలింపుకు రీ సైక్లింగ్ కంపెనీతో చర్చలు**

**ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**



**మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణంలోనీ ఈదులగూడ శివారులో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం చెత్త రీ సైక్లింగ్ సంస్థ ప్రతినిధులతో కలిసి డంపింగ్ యార్డ్ పరిశీలించి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ లో పారిశుధ్య వ్యర్ధాలు భారీగా నిల్వ చేయడం తో స్థానికులు దుమ్ము దూళి దుర్వాసన పొగ తో ఇబ్బంది పడుతున్నట్లు వాపోయారు. డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక వార్డు ప్రజలు సమీప గ్రామాల ప్రజలకు కలుగుతున్న అసౌకర్యం గుర్తించి చెత్త నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ లోని చెత్తను ఎప్పటికప్పుడు రీసైకిల్ చేసి సంస్థ లు తరలించేలా ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. అతిత్వరలో డంపింగ్ యార్డ్ నుంచి వ్యర్థలను తొలగించి పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలకు దుర్వాసన పొగ సమస్యని పూర్తిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ చల్ల నాగలక్ష్మి వెంకన్న యాదవ్, డిఈ వెంకన్న, మైత్రి ఏజెన్సీ ధర్మ,నాయకులు పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల పునః ప్రారంభం

**మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



మండలం పరిధిలోని ఉట్లపల్లి గ్రామ ఎస్సి కాలనీలో ఐదేండ్లుగా మూతపడిన పాఠశాలను శుక్రవారం ఎంపిడివో శేషగిరి శర్మ, ఎం ఈ ఓ బాలు నాయక్ లు పునః ప్రారంభించారు. మొదటి రోజు 8 మంది విద్యార్థులచే ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించిన వారు మాట్లాడుతూ పాఠశాల బలోపేతం కోసం గ్రామస్తులు సహకారించాలని, బడిలో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. విద్యార్థులకు కావలసిన మోలిక వసతులను ప్రభుత్వపరంగా సమకూరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రమేష్, సర్పంచ్ చంద్రశేఖర రావు,కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మంగ్య నాయక్, ప్రధానోపాధ్యాయురాలు సలీమా, మాజీ సర్పంచ్ తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మాతంగి రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి పొదిల నరేష్, ఉపాధ్యాయులు వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

## పరకామణి సేవకు వెళ్లిన ట్రాన్స్ కో కాంట్రాక్టర్ గుండెపోటుతో మృతి

నేరేడుచర్లడిసెంబరు 19 ప్రభాతవార్త





తిరుమలలో పరకామణి సేవ కోసం వెళ్లిన నేరేడుచర్లకు చెందిన ట్రాన్స్ కో కాంట్రాక్టర్ గజ్జల రవీం దర్‌రెడ్డి(49) గుండెపోటుతో తిరుమలలో శుక్రవారం తెల్లవారుజా మున మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి 25 ఏళ్ల క్రితం నేరేడుచర్లకు వచ్చి స్థిర పడ్డాడు. ట్రాన్స్ కో కాంట్రాక్టర్ గా సుమారు 20 ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే పనిచేస్తున్నాడు. అందరికి తలలో నాలుకలా ఉండేలా రవీందర్ రెడ్డి నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలలో మంచి పేరుంది. పరకామణి సేవ కోసం 19,20,21 తేదీలలో సేవ చేయడానికి అనుమతి పొందడంతో అతనితో పాటు మరికొంతమంది స్నేహితులతో కలిసి ఈనెల 17న శ్రీశైలం దేవస్థానానికి వెళ్లారు. అక్కడ దర్శనం అనంతరం తిరుమలకు వెళ్లారు. 18వ తేదీ ఉదయం కాలినడకన అలిపిరి నుంచి మెట్ల మార్గంలో తిరుమల చేరుకున్నారు. తిరుమలలో సేవ కోసం సాయంత్రం అనుమతులు పూర్తి చేసుకున్నారు. రాత్రి స్నేహితులతో కలిసి రూముకు చేరుకున్న రవీందర్ రెడ్డి రాత్రి 11 గంటల వరకు ముచ్చటించారు. అనంతరం నిద్ర పోయారు. ఉదయం సేవకు సిద్ధం కావడం కోసం శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు తోటి స్నేహితులు నిద్రలేచి, రవీందర్ రెడ్డిని లేపేందుకు ప్రయత్నించగా, ఎంతకీ లేవకపోవడంతో వెం టనే స్థానిక ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అప్పటికే రవీందర్ రెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక తిరుమల పోలీసులు రవీందర్ రెడ్డి భార్యతో ఫోన్లో మాట్లాడి స్నేహితులతో అంబులెన్స్ లో మృతదేహాన్ని నేరేడుచర్లకు పంపించారు. రవీందర్‌రెడ్డికి భార్య కవిత, 18 ఏళ్ల కూతురు సాత్విక ఉంది. రవీందర్‌రెడ్డి మృతితో నేరేడుచర్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నేతలు, తోటి కాంట్రాక్టర్లు, స్నేహితులు సంతాపం వ్యక్తం చేశారు ట్రాన్స్ కో అధికారుల సంతాపం..... నేరేడుచర్ల ట్రాన్స్ కో కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి మృతి పట్ల ట్రాన్స్ కో ఉన్నతాధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వెలిబుచ్చారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుని రాజీనామా

హుజూర్ నగర్ క్రైమ్ , డిసెంబర్ 19 , ప్రభాతవార్త :



హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి తన పదవికి రాజీనామా చేసినట్లు బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు . బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా పోటీ చేయదలచుకున్న న్యాయవాది ఏదైనా బార్ అసోసియేషన్ కి అధ్యక్షుడిగా కొనసాగుతున్నట్లయితే తన పదవికి రాజీనామా చేసిన తర్వాతనే నామినేషన్ ను దాఖలు చేయాలని నిబంధన ఉన్న నేపథ్యంలో అధ్యక్షులు సాముల రాంరెడ్డి తన పదవికి రాజీనామా చేసినట్లుగా ప్రకటనలో తెలిపారు. గురువారం రాజీనామా సమర్పించడంతో బార్ అసోసియేషన్ కార్యవర్గం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి రాజీనామా ను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :



ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు . జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో త్వరితగతిన సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. రాజీ మార్గం ఉన్న క్రిమినల్, అన్ని సివిల్ కేసులకు లోక్‌అదాలత్ లో పరిష్కారం లభిస్తుందన్నారు. భూతగాదాలు, బ్యాంకు రుణాలు, చెక్‌బౌన్స్, కుటుంబ కలహాలు, విద్యుత్ చౌర్యం , డ్రంకెన్ డ్రైవ్, ట్రాఫిక్ ఉల్లంఘన, యాక్సిడెంట్ తదితర కేసుల్లో లోక్ అదా లత్ ద్వారా సేవలు వినియోగించు కోవాలన్నారు. ఒకసారి లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారం అయి తే ఏ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని వివరించారు . కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా సాముహిక కుంకుమార్చనలు



మేళ్లచెరువు డిసెంబర్19 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్యాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ 4వ రోజు కార్యక్రమాలలో భాగంగా సామూహికకుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణభజనలు, గుడిసేవలు, తిరుప్పావై 4వ పాశురగానం, పఠనం, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాథుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాద్ దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అమావాస్య మహా అన్నదానానికి విశేష స్పందన

నేరేడుచర్ల డిసెంబర్ 19 ప్రభాత వార్త



నేరేడుచర్ల లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సేవ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన మహా అన్నదానానికి విశేష స్పందన లభించింది, దాతల సహకారంతో 12 నెలలుగా అమావాస్య అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు, నేడు800 మందికి అన్నదానం చేశారు , ఈ కార్యక్రమములోరాచకొండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ కందిబండ శ్రీనివాసరావు ఊట్కూరు నటరాజు ఉప్పల పుల్లయ్య పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఒరుగంటి గణేష్ పోతుగంటి సత్యనారాయణ గుండా సత్యనారాయణ నీలా రామ్మూర్తి పాల్వాయి గోపాలకృష్ణ తడకమల్ల పరమేష్ నోముల రామారావు చారుగుండ్లవెంకటేశ్వర్లు రాచకొండ రవి చిట్టిపోలు కామేశ్వరరావు ఇమ్మడి వెంకటేశ్వర్లు సాయి శ్రీరామ్ వీరవెల్లి శ్రీలత లక్ష్మీ శివానీ తదితరులు పాల్గొన్నారు

## అధైర్య పడొద్దు పార్టీ అండగా ఉంటుంది



నేరేడుచర్లడిసెంబర్ 19 ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దని పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు భరోసా ఇచ్చారు, మూడవ విడత గ్రామపంచాయతీఎన్నికల లో మండలంలోని రోళ్ళవారిగూడెంలో పోలీసులు చేపట్టిన లాఠీ చార్జీలో గాయాలైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను శుక్రవారం మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులుతో కలిసి పరామర్శించి న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకత్వం అండగా నిలుస్తుందన్నారు. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు అందరూ కలిసికట్టుగా, అధైర్య పడకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఇక్కడ జరిగిన పరిస్థితిని పార్టీ ఉన్నతస్థాయికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




## ఆ కుటుంబం సర్పంచుల కుటుంబం

### మూడు దశాబ్దాలుగా ఒకే కుటుంబంలో ముగ్గురు సర్పంచుల ఎన్నిక

నేరేడుచర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త





నేరేడుచర్ల మండలం బోడల్ దిన్న గ్రామానికి చెందిన కోడిద విశ్వనాథం కుటుంబం నుండి మూడు దశాబ్దాలుగా సర్పంచులుగా ఎన్నికవుతున్నారు, నేరేడుచర్ల మండలం బోడలు దిన్న, చిల్లేపల్లి గ్రామపంచాయతీలకు సరిహద్దు ఒకే వీధి, ఒకే వీధికి ఒకవైపు బోడలుదిన్న, మరొకవైపుచిల్లేపల్లిగ్రామపంచాయతీలు ఉన్నాయి, ఈ రెండు గ్రామపంచాయతీలకు 1997నుండి2025 జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ కుటుంబం నుండి సర్పంచులు గా ఎన్నికవు తున్నారు, కోడిద విశ్వనాథం 1997 నుండి2002 వరకు, 2002 నుండి2006 వరకు సర్పంచ్ గా,2006 నుండి2011 వరకు ఎంపీటీసీగా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా , తిరిగి 2014 నుండి 2019 వరకు సర్పంచ్ గా ఎన్నికయ్యారు, ఆయన కుమారుడు కోడిద మనోజ్ చిల్లేపల్లి గ్రామపంచాయతీకి 2019 నుండి 2023 వరకు సర్పంచ్ గా ఎన్నికై పని చేశారు, ప్రస్తుతం జరిగిన ఎన్నికల లో మనోజ్ భార్య కోడిద అపర్ణ చిల్లేపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందారు, బీసీ మహిళ ఆయన అపర్ణ చిల్లేపల్లి గ్రామపంచాయతీ జనరల్ మహిళ స్థానానికి కేటాయించినప్పటికీ పోటీ చేసి విజయం సాధించారు, కోడిద విశ్వనాథం కుటుంబం ఈ రెండు గ్రామాలకు చేస్తున్న విశేష సేవలు అభివృద్ధి పనులకు గ్రామాలలోని సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించడం వల్లనే మూడు దశాబ్దాలుగా ఈ కుటుంబ సభ్యులు సర్పంచులుగా ఎన్నికవుతున్నారని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు

## చెరువులలో చేప పిల్లల పంపిణీ

నేరేడుచర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలో శుక్రవారం పలు గ్రామాల చెరువులకు ప్రభుత్వం సరఫరా చేసే చేప పిల్లలను పంపిణీ చేశారు,నేరేడుచర్ల చెరువులో 75000 దిర్శించర్ల చెరువులో75000 చింతకుంట్ల చెరువులో 1,20,000 బోడలదిన్న చెరువులో 1,20,000 చేప పిల్లలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జావిద్, వ్యవసాయ విస్తరణ అధికారి నిర్మల పంచాయతీకార్యదర్శినాగేశ్వరరావు ... మత్స్య పరిశ్రమ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గ

నేరేడుచర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయం లో అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు, ఆలయ పూజారి మెలుగు శ్రీనివాస చార్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని పూలమాలలతో పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు, ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు

## గ్రూప్ 3 లో ఉద్యోగం సాధించిన సాయిచంద్

నేరేడుచర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తు న్నకీత సాయిచంద్ గ్రూప్ 3 లో ఉద్యోగం సాధించారు, గతంలో గ్రూప్ 4 లో జూనియర్ అకౌంటెంట్ గా ఉద్యోగం సాధించి నేరేడుచర్ల మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న కీత సాయి చంద్ టీజీపీఎస్ సి విడుదల చేసిన గ్రూప్ 3 లో టిజిపిఎస్ సిలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు, సాయి చంద్ గ్రూపు 3 లో ఉద్యోగం సాధించడం పట్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు

# ప్రభుత్వ నిధులు వృథా-కట్టి వదిలేసిన పల్లె దవాఖానా

### ప్రజలకు అందని వైద్య సేవలు

**ఆలేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన పల్లె దవాఖాన నేడు నిరుపయోగంగా మారింది. భవన నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంతో ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అక్టోబర్-2023లో డీఎంఎఫ్, ఎస్డీఎఫ్, సీడీపీ నిధులు కలిపి రూ.16 లక్షల వ్యయంతో పల్లె దవాఖాన భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం భవన నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు వైద్య సిబ్బంది నియామకం, అవసరమైన వైద్య పరికరాల ఏర్పాటు




జరగలేదు. దీంతో గ్రామ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకే దూర ప్రాంత ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పెంచుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పల్లె దవాఖాన భవనానికి తాళాలు వేసి ఉండగా, పరిసర ప్రాంతం మురికిగా మారుతోంది. భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె దవాఖాన పథకం ఈ విధంగా నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పల్లె దవాఖానను ప్రారంభించి, వైద్య సిబ్బంది నియమించి, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా వైద్య శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.




## గొంగిడి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరికలు



**రాజాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**

రాజపేట మండలం నర్సాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో గొంగిడి సునీత మహేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నాగర్తి గోపి, యెమ్మ భాస్కర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

## రఘునాథపురం సర్పంచి ఉపసర్పంచ్ లను సన్మానించిన ఆర్యవైశ్యులు



**రాజాపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

రాజాపేట మండలం రఘునాథపురం ఆర్య వైశ్యులు సర్పంచిగా ఎన్నికైన పల్లె సంతోష్ ఉపసర్పంచి లక్ష్మీనారాయణ లను శుక్రవారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ భవనంలో సత్కరించారు. సంఘ భవనానికి ఆహ్వానించి చేనేత శాలువాతుల సత్కరించారు. అంతకుముందు అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సర్పంచి పల్లె సంతోష్ ఉపసర్పంచి లక్ష్మీనారాయణలు ప్రారంభించారు. రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు అభినందనీయమని సర్పంచి ఉపసర్పంచ్ లు కొనియాడారు.

## సకాలంలో విధులకు హాజరుకాని వైద్యాధికారి.

**రాజాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**



రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి సకాలంలో విధులకు హాజరు కావడంలేదని ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు కూడా సదర్ డాక్టర్ రాకపోవడంతో పేషెంట్లు నిరీక్షించి ప్రైవేటు ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. డాక్టర్ తో పాటు ఆస్పత్రిలోని మరికొందరు సిబ్బంది కూడా విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని పేషెంట్లు ఆరోపించారు. ఈ విషయంపై డాక్టర్ ను వివరణ కోరే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు.



## భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేక పూజ లు

**. రాజాపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని గురువారం రాత్రి పరమశివుడికి లఘున్యాసా పూర్వక శత రుద్రాభిషేకం, పంచామృత ఫల రస అభిషేకాలు అలంకరణ భజన సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి. సందీప్ రెడ్డి ప్రసన్న పుణ్య దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ పర్యవేక్షణలో ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని చిట్టి సభ్యుల దాతల సహకారంతో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి.

## ఆర్యవైశ్య సంఘం అన్న ప్రసాద వితరణ

**రాజాపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శుక్రవారం అమావాస్య పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల ఆర్యవైశ్య సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారు 500 మంది అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. పెద్దల జ్ఞాపకార్థం ఆర్యవైశ్యులు 8 సంవత్సరాల నుండి కొనసాగిస్తుండగా పాల్గొన్న పలువురు అభినందించారు. శాశ్వత బియ్యం దాత పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ ఎండి పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతుల సహకారంతో కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బెజగం నాగభూషణం, ఇమ్మడి నర్సింలు, మార్త జగదీశ్వర్, బెజగం చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట పాఠశాలలకు స్మార్ట్ టీవీల పంపిణి.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 19,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలంలోని జడ్పీహెచ్ఎస్ యాదగిరిపల్లి పీడబ్ల్యూ లో టిటిఏ అమెరికన్ తెలుగు అసోసియేషన్ పోర్ట్లాండ్ అధ్యక్షులు బండారు మయూర్ రెడ్డి దాతగా మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు టిటిఏ సేవా డేస్ 2025లో భాగంగా (డిజిటల్ స్కూల్) స్మార్ట్ టీవీ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిఏ సేవా డేస్ కమిటీ అధ్యక్షులు మల్లీపెద్ది నవీన్ రెడ్డి, సేవా డేస్ కోఆర్డినేటర్ కంది విశ్వ, ఇండియా సేవా డేస్ కోఆర్డినేటర్ బీరం మధుకర్ రెడ్డి, సేవ డేస్ అడ్వైజర్ డాక్టర్ ద్వారాకాంత రెడ్డి, సేవ డేస్ అడ్వైజర్ వెంకన్న,సురేష్, సేవ డేస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గణేష్ మాధవ్ వీరమనేని, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ పేరుకే, ఇంటర్నేషనల్ సర్వీస్ డైరెక్టర్ దూదిపాల జ్యోతి రెడ్డి, డేస్ చైర్ విజయపాల్ రెడ్డి, డేస్ చైర్ మోహన్ రెడ్డి పట్వాడా, డేస్ కోచ్ భరత్ రెడ్డి, టెన్త్ అనివర్సరీ చైర్ డి ఎల్ ఎన్ రెడ్డి, కాన్ఫరెన్స్ చైర్ ప్రవీణ్ చింత, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీమతి శరత్ యామిని, పాల్గొన్నారు.

## సొంత గ్రామంలో ఉమేష్ వైద్యశిబిరం


**రాజాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**



తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే కార్యక్రమానికి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి శ్రీకారం చుట్టారు. హంస హోమియోపతి మెడికల్ కాలజ్, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం రాజపేట గ్రామంలో జరిగిన మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది . ఈ కార్యక్రమానికి ఎండి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చెందిన 500 మంది రోగులకు ఉచితంగా సలహాలు, హోమియో మందుల పంపిణీ, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేశారు. ప్రత్యేక వైద్య నిపుణుల బృందం చే పరీక్షలు నిర్వహించారు. రెండు రోజులుగా వైద్య విద్యార్థులచే ఇంటింటి సర్వే నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, గుర్రం నరసింహులు, ఎర్రగోకుల నాగార్జున, శంకర్, సంపత్ పలువురు పెద్దలు పాల్గొన్నారు. రాజపేటలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు చెప్పారు. డా. శ్రీనివాస్ బాబు, డా. మస్తాన్ వాలీ, డా. నిరీక్షణ, డా. సరిత, డా. ష్వేతల, 100 కు పైగా పిజి విద్యార్థులు, ఇంటర్న్లు, ఫైనల్ ఇయర్ విద్యార్థులు సేవలు అందించారు. రాజపేట గ్రామానికి చెందిన డా. ఉమేష్ ఎక్కలదేవి, తన మిత్రుడు ఉప్పల రమేష్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంప్ సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను కొనసాగిస్తామని తెలిపారు.

## మల్ల గూడెం ఉపసర్పంచిని సత్కరించిన కేటీఆర్

**రాజాపేట డిసెంబర్ 19 ప్రభాతవా**



రాజాపేట మండలం మొల్ల గూడెం గ్రామ ఉప సర్పంచి రెడ్డ బోయిన కవిత రాజు ను టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ప్రత్యేక మెమొంటో అందజేసి సత్కరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి, ఉపసర్పంచి ప్రజాప్రతినిధులను ప్రత్యేక సమావేశంలో కేటీఆర్ సత్కరించిన సందర్భంగా కవితను కూడా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్యగౌడ్, మొల్ల గూడెం గ్రామ సర్పంచి జెన్నపల్లి బాలరాజు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తదితరులున్నారు.

## సర్పంచిని సన్మానించిన అంగన్వాడీలు.

*తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామ సర్పంచిగా గెల్పొందిన



బోయపల్లి కిషన్ తాటిపాముల గ్రామంలోని అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సునీత, భూషణమ్మ పుష్పలత, విమల, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

*తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త*

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఆదర్శ నగరం కాలనీ,లో ఇటీవల కాలంలో వాటం నరసింహ ఆకాల మరణం



కారణంగా వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం మరియు దుప్పట్లు, కిరాణా సామాన్లు పంపిణీ చేశారు ధాతలుగా లయన్ దేవులపల్లి గణేష్,లయన్ జలగం రామచంద్రన్ గౌడ్, లయన్ బొడ్డు సుందర్ ఆర్థిక సహాయంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గుండాల మురళీధర్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ రమేష్ నాయక్ , లయన్ రామచంద్రన్ గౌడ్ , లయన్ సోమేశ్ , లయన్ కాకి వెంకట్ రెడ్డి , లయన్ గణేష్ , లయన్ గిరి గౌడ్ , వాటం శీను పాల్గొన్నారు.

## విజయానికి మొక్కు.. తలనీలాల అర్పన

*జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 19 (ప్రభాత వార్త):*

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నున్న యాదగిరి తన సమీప ప్రత్యర్థిపై



78 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. గెలిస్తే దురాజ్పల్లిలోని లింగమంతుల స్వామి దేవాలయంలో తలనీలాలు అర్పిస్తానని ముందుగా మాట ఇచ్చిన నున్న మహేష్, విజయానంతరం శుక్రవారం ఆలయానికి చేరి తలనీలాలను అర్పించి తన మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీపై తన అభిమానాన్ని భక్తి భావంతో వ్యక్తం చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు తోడుసు వీరమల్లు, ఉప సర్పంచ్ మాంద్ర గోవర్ధన్, ముఖ్య నాయకులు వల్లపు శ్రీనివాస్ యాదవ్, నున్న సురేష్ తదితరులు కూడా పాల్గొని స్వామివారి వద్ద మొక్కులు అర్పించారు

## అనారోగ్య బాధితులకు అండగా కుంట్ల సురేందర్ రెడ్డి

*జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 19 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన సూరారపు ముత్తయ్య భార్య ముత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండల పి ఏ సి ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి సూర్యాపేటలోని ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వైద్యానికి అయ్యే ఖర్చులను స్వయంగా భరించి ఆసుపత్రి బిల్లును చెల్లించడం ద్వారా తన మానవతా స్ఫూర్తిని చాటుకున్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరారపు సురేష్‌ను, అనారోగ్యంతో బాధపడుతున్న ఆరే అశోక్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యనాయక్ తండ సర్పంచ్ లూనావత్ కృష్ణ, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు, సూరారపు వేంకటాద్రి, గుండె నర్సింహా, కన్నెబోయిన ఉపేందర్, సూరారపు శ్రీను, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస్ రెడ్డి, బచ్చాటి ప్రవీణ్, గడ్డం సైదులు, గండమళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు

*నాగారం డిసెంబర్ 19 ప్రభాతవార్త.*

ఈనెల 22 నుండి 24 వరకు మండల పరిధిలోని పనిగిరి గ్రామంలో కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు కరుణ యువజన సంఘం అధ్యక్షులు బొంతుకొండల్ల సురేష్ తెలిపారు శుక్రవారం మండల పరిధిలో పనిగిరి గ్రామంలో కబడ్డీ క్రీడా పోటీలకు సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ పోటీలలో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు ఇచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా పదివేల 16 ద్వితీయ బవుమతిగా 8016 తృతీయ బహుమతిగా 6016 ఇవ్వనున్నట్లు తెలిపారు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి..

### జిల్లా కార్యదర్శి డి.లాలు

*మోతె, డిసెంబర్ 19 ప్రభాత వార్త.*

.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి డి.లాలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 21న తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశాలు జరుగనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్రంలోని విద్యారంగ



సమస్యలపై చర్చించి పలు కీలక తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. కావున మోతె మండలం నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శించడం సరికాదని విమర్శించారు. ఇప్పటివరకు ఉద్యోగులకు రావలసిన ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభాబాయి, మండల అధ్యక్షులు డి.నరేందర్, మండల ఉపాధ్యక్షులు కవిత, ఎం.యాదయ్య, కె.సాయిశ్యామ్, డి.లకుపతి, ఉషారాణి, గురులక్ష్మీ ృ పాల్గొన్నారు

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక..

*నూతనకల్.. డిసెంబర్ 19 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో శుక్రవారం నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా పులుసు సైదులు, ఉపాధ్యక్షులుగా బాణాల మల్లారెడ్డి, కార్యదర్శిగా పంతం వెంకన్న లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, బాణాల సుదర్శన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల నాగమల్లు, మోహన్ రెడ్డి, బత్తుల మల్లయ్య, నర్సి రెడ్డి, పంతం వెంకన్న, సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.






## నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే పై చెయ్యి

*నాగారం డిసెంబర్ 19 ప్రభా త వార్త.*

గ్రామపంచాయతీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం లో 101 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలవడంతోనే మరోసారి తుంగతుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ దే పై చేయి అయిందని



నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోలిపాక సాయికుమార్ అన్నారు శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పల్లె నుండి పార్లమె ంటు వరకు ఏ ఎన్నికైన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే గెలుపు పేర్కొన్నారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసపూరితమైన మాటలతో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని ప్రజలకు సూచించారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో పూర్తి ఆధిక్యతను కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ల మ్యాపింగ్ పనులపై అధికారులతో సమావేశం

*జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 19 (ప్రభాత వార్త)*

తహసీల్దార్ శ్రీకాంత్ అధ్యక్షతన ఓటర్ల మ్యాపింగ్ మరియు ప్రొజెనీ మ్యాపింగ్ (కుటుంబంలో తల్లిదండ్రులు-పిల్లల వివరాల నమోదు) పనులపై



అన్ని అధికారులు మరియు జిపిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాపింగ్ పనుల పురోగతిని సమీక్షి ంచారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన అన్ని దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల జాబితా ఖచ్చితత్వం, తాజాదనాన్ని కాపాడేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శ కాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఇక ఎన్నికల్లో అభ్యర్థులు పెట్టిన ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తూ, ఎన్నికల వ్యయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

## గ్రామ పారిశుధ్య కార్మికులకు స్వెటర్లు బహుకరణ..

*నూతనకల్.. డిసెంబర్ 19 ప్రభాతవార్త..*

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు పాత సూర్యాపేట గ్రామానికి చెందిన,ప్రాథమిక పాఠశాల ఎర్రపహాడ్ గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి శుక్రవారం స్వెటర్లు బహుకరించారు. ఈ సందర్భంగా సవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం శ్రమిస్తూ, విపరీతమైన చలిలో వణుకుతూ సేవలందిస్తున్న గ్రామ పారిశుధ్య కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని సుమారు పదివేల రూపాయల విలువైన చలి వస్త్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేసినట్లు వారు తెలిపారు. స్వెటర్లు అందజేసిన ఉపాధ్యాయుని కార్మికులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి శంభయ్య, పూజల కోటి, బం



## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**చౌటుప్పల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

ప్రభుత్వ రికార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని రికార్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షనర్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ డే 2025 సంవత్సర పురస్కారాన్ని జై కేసారం గ్రామానికి చెందిన జీంద్రు పాండురంగారెడ్డి, జెల్లా శ్రీనివాసులు కు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య స్వాగత ఉపన్యాసం చేశారు. అందరు ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ కోసమే విశేషంగా కృషిచేసినఖి డిఎస్ నకార ఖి చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు, ఏ. టీ. ఓ . కృష్ణమోహన్, సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య, జిల్లా ప్రతినిధి నర్సిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ సందగళ్ళ కృష్ణయ్య గౌడ్, జిల్లా నాయకులు మోటే సత్తయ్య, సహా అధ్యక్షులు మొహమ్మద్ రజాక్, ఉపాధ్యక్షులు నారగోని కృష్ణయ్య గౌడ్, సహాయ కార్యదర్శి చింతల వీరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి బిక్కు నాయక్, ప్రచార కార్యదర్శి వర్కాల కిషోర్ కుమార్, బద్దం వసంత, చోల్లేటి రాజయ్య, కర్నాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో అన్నదానం



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యం లో 450 మంది పేదలకు అన్న దానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు కోశాధి కారి కొండా లీల రమేష్ జెడ్ సి ఉప్ప ల రామ నరేష్ మాశెట్టి అనంత రాములు పేరూరి అశోక్, సింగిరి కొండ శ్రీనివాసరావు దాస నాగే శ్వరరావు పెండ్యాల నాని ఉప్ప లంచు సతీష్, చేపూరి అనంత రాములు స్వామి అత్తులూరి నరసింహారావు కాలంగి నరసిం హారావు వరగాని శ్రీనివాస రావు కామిశెట్టి శేఖర్ గెల్లా కొండల రావు గెల్లి పురుషోత్తం కరాల పాటి ఈశ్వరమ్మ ఆరేటి వెంకట లక్ష్మి రాజేశ్వరి పెనుగొండ రాజ్య లక్ష్మి మోనిక తదితరులు పాల్గొ న్నారు

## కౌంటింగ్ ఏజెంట్ పై దాడి... . I8 మంది పై బైండోవర్ కేసు నమోదు.

**గరిడేపల్లిడిసెంబర్19ప్రభాత వార్త :**

గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో స్థానిక ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్ పై జరిగిన దాడి కేసులో 18 మంది పై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ చలిగంటి నరేష్ తెలిపారు. బుధవారం రోజు జరిగిన ఘర్షణలో ఎడవెల్లి చంద్రారెడ్డి అనే మాజీ సర్పంచ్ కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా బిఆర్ఎస్ పార్టీ ఓటమిని అంగీకరించలేక కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్నటువంటి చంద్రారెడ్డి పై బిఆర్ఎస్ అభ్యర్థి కుటుంబ సభ్యులు, కొందరు స్థానిక మరియు స్థానికేతరులు అయినా అల్లరి మూకలను వెంటబెట్టుకొని కౌంటింగ్ హాల్ పై దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో గాయపడిన ఎడవెల్లి చంద్రారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పది మంది పై కేసు నమోదు చేసి అదేవిధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లలో ఫేక్ న్యూస్ క్రియేట్ చేసిన మరికొంతమందిని మొత్తం 18 మందిని శుక్రవారం రోజు హుజూర్నగర్ ఆర్డీవో ముందు బైండోవర్ చేయడం జరిగిందని ఎస్సై నరేష్ తెలిపారు.

## విద్యార్థుల ఫీజ్ రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**కొండమల్లేపల్లి, 19డిసెంబర్, ప్రభాతవార్త:**

విద్యార్థుల ఉపకార వేతనాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్థన్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వెంటనే ఉపకార వేతనాలు విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంలో కళాశాలల్లో సర్టిఫికెట్లు తీసుకోలేకపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాల చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బిసి విద్యార్థి సంఘం నాయకులు శేఖర్, బచ్చలయ్య, మహేష్, పృధ్విరాజ్, మణికంఠ, గోవింద్, రవికుమార్, గణేష్; వెంకటాచారి, బత్తుల మల్లేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చండూరు రూరల్, 19డిసెంబర్, ప్రభాతవార్త:**

శ్రీ విశ్వాసనామ సంవత్సర మార్గశిరమాస అమావాస్య సందర్భంగా మండలంలో గల తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో



శుక్రవారం ప్రత్యేక పూజలు, హోమములు నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, పుణ్యావాచనము, రుద్రాభిషేకము, రుద్రహోమము, మృత్యుంజయ హోమము, నవగ్రహాల హోమములను ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ధర్మకర్తలు కురుపాటి వెంకటమ్మ ముత్తయ్య, జిల్లా నరసింహ, అర్చకబృందం, కార్యనిర్వాహక అధికారి అంబటి నాగిరెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శుక్రవారం రాత్రి గుండపల్లి భజన బృందంచే భజన కార్యక్రమం నిర్వహించారు. అమావాస్య సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు స్వాములు జాగారములు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెల అమావాస్య రోజున జరుగుతాయని, భక్తులందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు.

## భర్త ఉప సర్పంచ్... భార్య వార్డు మెంబర్

**కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

తాళ్లగూడెం పంచాయతీలో ఈనెల 14న పంచా యతీ ఎన్నికలు జరిగాయి. గ్రామానికి చెం దిన బిఆర్ఎస్ నాయకులు శెట్టి శ్రీనివాస రావు నాల్గవ వార్డులో పోటీ చేసి సిపిఐ కూటమి అభ్యర్థిపై 26 ఓట్ల మెజార్టీతో గెలుపొంది ఉపసర్పంచిగా ఎన్నికయ్యారు. శ్రీనివాస్ రావు కు ఎన్నిక ల్లో కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్ పార్టీలు మద్దతు నిచ్చాయి. శ్రీని వాస రావు ను ప్రజలు ఎన్నికల్లో ఆదరిం చి ఆశీర్వదించారు. శ్రీనివాస్ రావు సతీమణి శెట్టి మాధవి కూడా 7 వార్డులో పోటీ చేసి 43 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. దీంతో ఒకే ఇంట్లో ఇద్దరు ప్రజా ప్రతినిధు లుగా ఎన్నికయ్యారు.

## చౌటుప్పల్ వార్త



## నూతన సర్పంచ్ కారుపై కాంగ్రెస్ వర్గీయుల దాడి..

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 19 ప్రభాతవా ర్త**



సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామ నూతన సర్పంచ్ ఎన్నికైన మేకల రామనర్సయ్యపై కాంగ్రెస్ వర్గీయులు గురువారం రాత్రి దాడి చేశారు. ఈనెల 17న నిర్వహించిన తుది విడత సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా మేకల రామనర్సయ్య తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై విజయం సాధించారు. ఎన్నికల జరిగిన మరుసటి రోజు రాత్రి మేకల రామ్ నర్సయ్యకు చెందిన కారును ప్రత్యర్థులు అడ్డుకొని కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఆ సమయంలో కార్లో రామ నర్సయ్య లేకపోవడంతో అతడికి ప్రమాదం తప్పినట్లు అయింది. కారు ధ్వంసంలో రామ నర్సయ్య అనుచరులు గాయపడ్డారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా తనకు కాంగ్రెస్ వర్గీల నుంచి ప్రాణాలు ఉందని, రక్షణ కల్పించాలని రామ నరసయ్య పోలీసులు కోరారు.

## యూరియా బుకింగ్ మొబైల్ యాప్..




**చండూరు, 19డిసెంబర్, ప్రభాతవార్త:**

ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ మొబైల్‌యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రిక తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 20 నుంచి రైతులు యూరియా కొనుగోలు చేయడానికి దానికి సంబంధించిన యాప్‌ను తమ సెల్‌ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకుని బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. యాప్‌లో రైతు తన పట్టాదారు పాస్‌పుస్తకం నెంబర్‌ను నమోదు చేయగానే లింకు పైన తమ సెల్‌ఫోన్ నెంబర్‌కి ఓటిపి వస్తుందని, అదేవిధంగా నమోదు చేసిన వెంటనే రైతుకు సంబంధించిన భూమి విస్తీర్ణాన్నిబట్టి ఎన్ని యూరియా బస్తాలు వస్తాయో తెలుస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా బుక్ చేసిన యూరియా సంబంధిత డీలర్ వద్ద కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. దీనివలన ఎరువులషాపువద్ద క్యూలైన్ కట్టవలసిన అవసరం లేదని ఆమె అన్నారు. రైతులు ఈ ఆప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులుఉన్నా సమీపంలోని ఏఈవోలవద్ద తెలుసుకోవాలని సూచించారు.

## ధోనిపాముల గ్రామ ఉప సర్పంచిగా తిప్పర్తి రాములు

**చండూరు రూరల్, 19డిసెంబర్, ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల ధోనిపాముల గ్రామ పంచాయతీ ఉపసర్పంచిగా శుక్రవారం తిప్పర్తి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండి యాదగిరి, ఎంఈఓ ఉట్కూరి సుధాకర్‌రెడ్డి, ధోనిపాముల గ్రామ సర్పంచ్ దాసరి అలివేలు స్వామి, అధికారులు, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలో చిత్తు గా ఓడిపోయినా ఈ విజయోత్సవాలు ఏంటి

## పార్టీ ని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు.



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 19,ప్రభాతవార్త:**

కేటీఆర్ ను చూస్తే జాలేస్తుందని అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హైదరాబాద్ లోని సీఎల్పీ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో అయిన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయినా విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాల పేరు తో జిల్లాల పర్యటనలకు వెళ్లడం చూస్తే నవ్వు వస్తుంది అని అన్నారు. అసమర్థుడి జీవ యాత్ర లాగా కేటీఆర్ టూర్లున్నాయి.ఓడిపోయిన సర్పంచ్ లను ఓదార్చడం కోసం ఆయన ఓదార్పు యాత్రలు చేస్తున్నట్లుంది..కవిత దెబ్బకు కూలిపోతున్న పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు పడుతున్నాడు..పార్టీ చిత్తుగా ఓడిపోయిన తర్వాత విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే కేటీఆర్ మానసిక స్థితి పైన డౌట్ వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12703 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 8,335 సర్పంచ్ లను గెలుచుకుంది..బీఆర్ఎస్ , బీజేపీ కలిపి 4,221 సర్పంచ్ లు గెలుచుకున్నారు.అంటే కాంగ్రెస్ పార్టీ కి 66 శాతం సీట్లు వచ్చాయి.కేటీఆర్ విజయోవత్సవ సభ నిర్వహించిన యాదాద్రి జిల్లాలో మొత్తం 480 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 290 చోట్ల విజయం సాధించారు.బీఆర్ఎస్ సర్పంచ్ లు 165 మంది, బీజేపీ వాళ్లు 13 మంది గెలిచారు.దాదాపు గా 60 శాతం సీట్లు కాంగ్రెస్ పార్టీ సాధించిందన్నారు. మరీ కేటీఆర్ ఎందుకు విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలు ఎందుకు నిర్వహించినట్లు,ఆడో ఇడో గెలిచిన సర్పంచ్ లను కాపాడుకోవడం కోసం కేటీఆర్ తాపత్రయ పడుతున్నాడు.గ్రామాల్లో స్థానిక సమీకరణాల వల్ల కొన్ని చోట్ల బీఆర్ఎస్ వాళ్ల ను గెలిపించారు.కేసీఆర్ ఫామ్ హౌస్ నిద్ర, కేటీఆర్ గెస్ట్ హౌస్ పాలిటిక్స్ చూసిన తర్వాత ఆ సర్పంచ్ లు కూడా బీఆర్ఎస్ లో మిగలరు. అందుకే కేటీఆర్ హడావుడి సభలు నిర్వహించి వాళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాడు.దౌర్జన్యం చేసి గెలిచారని కాంగ్రెస్ పైన కేటీఆర్ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు.పోలీసులతో కలిసి బెదిరించారని అనవసరమైన ఆరోపణలు చేస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు దిగి దౌర్జన్యాలు చేస్తే బీఆర్ఎస్ నుంచి సర్పంచ్ లు ఎలా గెలిచారు,మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచ్ లు గెలిచే వాళ్లా,పదేళ్లలో ప్రతిపక్షాల తరుపున గెలిచిన ఏ ఒక్కరిని పార్టీలో ఉండనివ్వకుండా ప్రలోభాలు పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. 2019 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు చేసింది. అయినా అప్పుడు మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురొడ్డి నిలబడ్డారు,అధికారం పోయాక కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు అని అన్నారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరిగాయి. చిన్న చిన్న ఘటనలు తప్పితే ఎక్కడా ఒక పెద్ద ఘర్షణ జరగలేదు. కేటీఆర్ మాత్రం నోటీకొచ్చిన ఆరోపణలు చేసి శునకానందం పొందుతున్నాడు.యాదాద్రి జిల్లాలో అంత అభివృద్ధి చేస్తే ఆలేరు, మునుగోడు, భువనగిరి లో ఎందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించారు. కేటీఆర్ పిచ్చి మాటలు వినడానికి తెలంగాణ ప్రజలు తెలివి తక్కువ వాళ్లు కాదు.కేటీఆర్ నువ్వెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ ఇక లేదు,నీ పార్టీ పని ఖతం,బీఆర్ఎస్ పడవకు కవిత పెద్ద బొక్క పెట్టింది. అది నడి సముద్రంలో మునిగిపోయే నావ లాంటిది. జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కేటీఆర్ కాకమ్మ కబుర్లు చెపుతున్నాడు.అప్పటి వరకు పార్టీ లో నీ పోస్టు ఉంటుందో ఊడుతుందో చూసుకో.కవిత ఒక వైపు, హరీష్ రావు మరో వైపు నీ పార్టీకి గుండు కొట్టే పనిలో ఉన్నారు. ముందు పార్టీని కాపాడుకో ఆ తర్వాత నువ్వు మిగిలితే చూద్దాం.రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ దే విజయం.అసెంబ్లీలో గెలిచాం పార్లమెంటులో బీఆర్ఎస్ ను జీరో చేశాం.కంటోన్మెంట్ లో మూడో స్థానానికి నెట్టాం.జూబ్లీహిల్స్ లో 25 వేల మెజార్టీతో గెలిచాం, సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చేశాం.ఇప్పటికే నిరూపించాం భవిష్యత్తులో ఎప్పుడైనా సవాల్ చేసి విజయం సాధిస్తాం అని అన్నారు.

# రాష్ట్రస్థాయి గుర్తింపు లభించిన వీరారెడ్డిపల్లి పాఠశాల

**తుర్కపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



స్వచ్ఛ విద్యాలయ స్టార్ రేటింగ్ లో తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయికి ఎంపిక అయిందని ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు కేంద్ర విద్యాశాఖ కొత్త స్టార్ రేటింగ్ విధానాన్ని అమలు చేస్తుంది. హరిత విద్యాలయాల రేటింగ్ ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎనిమిది పాఠశాల రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా అందులో వీరారెడ్డిపల్లి పాఠశాల ఉండడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో త్రాగునీటి వసతి, బారుర, బాలికల లకు వేరువేరు మరుగుదొడ్లు నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రతపై విద్యార్థులకు కల్పిస్తున్న అవగాహన, పాఠశాల పరిసరాల శుభ్రత వంటి 60 అంశాలపై ప్రత్యేక ఉపాధ్యాయ బృందం అధ్యయనం చేసి వీరారెడ్డిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలిచిన పాఠశాలలను జాతీయస్థాయికి పంపుతారు. జాతీయ స్థాయికి ఎంపిక అయితే ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా లక్ష నజరానా, అవార్డు అంద జేస్తారని ప్రధానోపాధ్యాయులు బండారు సత్యం తెలిపారు. ఈ ఘనతపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు వర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, శ్రీనివాస్, జరీనా బేగం, బెక్కం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత, వినయ్ కుమార్ పాల్గొన్నారు

# మండలంలో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్‌లు

**మోటకొండూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

మండలంలో 20 గ్రామ పంచాయతీలకు గాను రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కొండాపురం: కొప్పుల వెంకట్ రెడ్డి (కాంగ్రెస్), పెద్ద బావి: వేల్పుల రజిత శ్రీరాములు (బిఆర్ఎస్) 18 గ్రామాలకు మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిరు. 170 వార్డు సభ్యులకు గాను 20 వార్డు సభ్యులు ఏకగ్రీవం. గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచ్ లు చందేపల్లి: సర్పంచ్ బోట్ల నగేష్ (కాంగ్రెస్), ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, దిలావర్ పూర్: సర్పంచ్, గోలను అంజయ్య (కాంగ్రెస్), ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్, అమ్మనబోల్: సర్పంచ్, మామిడాల నర్సమ్మ (బిఆర్ఎస్), ఉప సర్పంచ్, కోల కృష్ణ, గిరిబో యినగూడెం: సర్పంచ్, రంగు సిందూజా కరుణాకర్ (స్వతంత్ర), ఉప సర్పంచ్ పన్నాల సౌజన్య, అభిత్ నగర్: సర్పంచ్, నాయిని అమరావతి (బిఆర్ఎస్), ఉప సర్పంచ్ సాయిరెడ్డి, కృష్ణారెడ్డి, అరెగూడెం: సర్పంచ్, దివ్య మకర జ్యోతి కార్తీక్ (కాంగ్రెస్), ఉప సర్పంచ్ కొల్లూరి లత, కాటేపల్లి: సర్పంచ్, పచ్చిమట్ల జయమ్మ మాదార్ గౌడ్ (కాంగ్రెస్), ఉప సర్పంచ్, వల్లాల పుష్పలత, ముత్తిరెడ్డిగూడెం: సర్పంచ్ ,బుడిగే బాలరాజు గౌడ్ (కాంగ్రెస్), ఉప సర్పంచ్, మంచాల వెంకన్న, సికిందర్ నగర్: సర్పంచ్, ,పసల ప్రదీప్ (కాంగ్రెస్), ఉప సర్పంచ్, పోలిశెట్టి ఇన్నశమ్మ ,వర్టూర్: సర్పంచ్, గట్టి గప్పుల సరిత మచ్చేందర్ (కాంగ్రెస్), ఉప సర్పంచ్, మోర శ్రీనివాసరెడ్డి, చామాపూర్: సర్పంచ్, వాకిటి లింగారెడ్డి (కాంగ్రెస్), ఉప సర్పంచ్, పురుమ తిరుమల్, కదిరేణి గూడెం: సర్పంచ్, లత (బిఆర్ఎస్), ఉపసర్పంచ్, వేముల పాండు, ఇక్కుర్తి: సర్పంచ్, చిరంజీవి స్వామి (కాంగ్రెస్), ఉప సర్పంచ్, దడిగి నవనీత, చాడ :సర్పంచ్, ఆకుల శ్రీనివాస్ (కాంగ్రెస్), ఉప సర్పంచ్ పిరిమిల్లి భూమయ్య, మాటూర్: సర్పంచ్, జిన్నె సిద్ధులు (కాంగ్రెస్), ఉప సర్పంచ్, బైరపాక రాములు, నాంచారి పేట: సర్పంచ్, బెల్లి మల్లేష్ (బిఆర్ఎస్), ఉప సర్పంచ్ గంధ మల్ల రేణుక, తేర్యాల: సర్పంచ్, మంత్రి లత స్వామి (కాంగ్రెస్), ఉప సర్పంచ్ బంజ మోహన్, మోటకొండూర్: సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ (కాంగ్రెస్) ఉప సర్పంచ్ వంగాల నికిత,అభ్యర్థులు గెలుపొందారు.

# పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై సస్పెన్షన్ వేటు



**మోటకొండూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పై రెండు సంవత్సరాలపాటు సస్పెన్షన్ చేసినట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు మాట్లాడుతూ... డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంచా రిపేటకు చెందిన పైళ్ల విట్టల్ రెడ్డి, చందపల్లి చెందిన నర్సింగరావు, కందడి రవీందర్ రెడ్డి, ఎన్నె నర్సిరెడ్డి, తేర్యాల కు చెందిన పంజాల రాజు గౌడ్, బురెడ్డి సుధాకర్ రెడ్డి, ఇరుకుల సునీత, వాకిటి విమల లను రెండు సంవత్సరాలపాటు సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శర్మ సత్యనారయణ గౌడ్, పైళ్ల సుధాకర్ రెడ్డి, శిగ అంజయ్య గౌడ్, ఏనుగు అంజిరెడ్డి, బొట్ల సంజీవ, ఎండి మదర్, అమరేందర్ పి వెంకటేష్, అశోక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ కోసం మొబైల్ యాప్‌పై అవగాహన



**తుర్కపల్లి ,డిసెంబర్ 19 ప్రభాత వా ర్త**

"ర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం యూరియా బుకింగ్ కోసం మొబైల్ యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీ ఉమా మాట్లాడుతూ యూరియాను ఇప్పటినుండి రైతులు స్లాట్ బుక్ చేసుకొని ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఫర్టిలైజర్స్ యాప్ను ప్రవేశపెట్టిందని, ఈ యాప్ ద్వారా రైతులు ముందస్తుగా యూరియాను బుక్ చేసుకుని యూరియా సంచులను కొనగలరని అన్నారు మన జిల్లాలో ఎక్కడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చని, స్లాట్ బుక్ అయిన తేదీ నుండి 24 గంటల లోపే ఆ యూరియా షాపులకు వెళ్లి కొనుక్కోవచ్చని అన్నారు. వారికి ఒక్క విడతలోనే మొత్తం యూరియాను తీసుకోవచ్చని, ఒక ఎకరం నుండి 5 ఎకరాల లోపు ఉన్న రైతులు రెండు విడతల్లో, ఐదు నుండి 20 ఎకరాలు ఉన్న రైతులు మూడు విడతల్లో, 20 ఎకరాల పైన ఉన్నవారు 4 విడతల్లో తీసుకోవచ్చని అన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు సులువుగా యూరియాను విక్రయించుకోవచ్చని యూరియా బస్తాల కోసం షాపుల ముందు లైన్ కట్టే ఇబ్బందికరమైన పరిస్థితి నుండి విముక్తి పొందినట్లు తెలిపారు. ఈ యాప్ లో పట్టాదారులే కాకుండా కౌలు రైతులు కూడా ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. రైతులందరూ ఈ యాప్ ను ఉపయోగించుకోవాలని కోరారు.

# గెలిచాడు .. హామీ నిలబెట్టుకున్నాడు

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వార్డులో వీధి దీపాలు వేపిస్తానని హామీ ఇచ్చాడు.ఎన్నికల్లో వార్డ్ ప్రజలు అతన్ని గెలిపించారు. వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. వివరాల్లోకెళ్తే మండలంలోని గోపాలపురం గ్రామంలో ఒకటో వార్డుకు మిత్రపక్షాలు బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన షేక్ రహీం ఆ ఎన్నికల సమయంలో తనను వార్డు మెంబర్ గా గెలిపించినట్లయితే ఒకటో వార్డు లో అత్యంత అధునాతనమైన ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చాడు. ఆ వార్డు లో 33 ఓట్ల మెజారిటీతో రహీం ను ఓటర్లు గెలిపించారు. ఓటర్లకు ఇచ్చిన మాటను తప్పకుండా శుక్రవారం తన స్వంత ఖర్చులతో ఒకటో వార్డులో ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేయించినాడు. దీంతో వార్డు ప్రజలందరూ హర్షం వ్యక్తం పరిచారు.

## పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో వినూత్న పోటీపోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ యం. హనుమంత రావు ఆవిష్కరించారు.రాష్ట్రంలోని అద్భుతమైన, ఇప్పటివరకు పెద్దగా వెలుగులోకి రాని పర్యాటక ప్రాంతాలను ప్రజలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ"పేరుతో వినూత్న పోటీని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హనుమంత రావు తెలిపారు.ఈ పోటీకి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా యువజన క్రీడల టూరిజం అధికారి కే. ధనంజనేయులు తో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దాగి ఉన్న పర్యాటక అందాలను ఫొటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి భారీ నగదు బహుమతులు అందించనున్నట్లు టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి తెలిపారని పేర్కొన్నారు. జిల్లాకు వచ్చే పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా కస్టమ్ టూర్స్ పేరుతో సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.జిల్లా యువజన క్రీడల టూరిజం అధికారి కే. ధనంజనేయులు మాట్లాడుతూ, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలు వారాంతాల్లో కొత్త ప్రదేశాలను సందర్శించేందుకు ఆసక్తి చూపుతుంటారని, ఈ నేపథ్యంలోనే ఈ పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పెద్దగా తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు తదితర 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించి, వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పోటీకి నేచర్, వైల్డ్‌లైఫ్, ఆర్ట్ అండ్ కల్చర్, హెరిటేజ్, వాటర్ బాడీస్, వంటకాలు, ఫామ్ స్టేస్, రిసార్ట్స్, స్పిరిచువల్, అడ్వెంచర్ అనే 10 విభాగాల్లో ఎంట్రీలు పంపవచ్చని తెలిపారు.గూగుల్ ఫారం లేదా సోషల్ మీడియా ద్వారా సంబంధిత అధికారిక అకౌంట్లను ట్యాగ్ చేస్తూ పంపవచ్చని చెప్పారు.ఫస్ట్ ప్రైజ్ రూ.50,000, సెకండ్ ప్రైజ్ : రూ.30,000,థర్డ్ ప్రైజ్ : రూ.20,000 చొప్పున నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. అదనంగా కన్సోలేషన్ బహుమతులుగా హరిత హోటల్స్‌లో ఉచిత బస కల్పించనున్నట్లు వెల్లడించారు.ఆసక్తి ఉన్న వారు జనవరి 5 లోపు తమ ఎంట్రీలను పంపించాలని, సంక్రాంతి సందర్భంగా విజేతలను ప్రకటిస్తామని తెలిపారు.



## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని ఇంద్రపాలనగరంలో ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి కొనుగోళ్ల ఎందుకు ఇంత ఆలస్యమైందని, ఇప్పటికే రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రాల్లో కొనుగోలు పూర్తిచేసి ఉండాలి కదా అని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా వెంటనే కాంటా వేసి కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోళ్ల ఇప్పటివరకు చేసినంతవరకు టాబ్ ఎంట్రీ పూర్తి చేశారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు ట్యాబ్ మెటీరియల్ పూర్తి చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలు పూర్తయిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. వారి వెంట స్థానిక తాసిల్దార్ లాల్ బహదూర్ సంబంధిత అధికారులు ఉన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ మరియు సిపిఎం మండల, పట్టణ కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టిందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈబిల్లునుఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాలకు చెందిన 30కోట్లమందికి పైగా పేదలకు ఉపాధిని కల్పిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నీరుగారుస్తుందనిఆరోపించారు. పనిదినాలను పెంచామనే పేరుతో కూలీల సంఖ్యను భారీగాతగ్గిస్తున్నారనిఅన్నారు. ఇపుడున్న చట్టంలో 90శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి వుండగా, దాన్ని 60శాతానికి కోత పెడుతూ 40శాతం నిధులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని బిల్లులోపేర్కొన్నారనిఅన్నారు. దీంతో నిధుల కొరత వున్న రాష్ట్రప్రభుత్వాలు ఈ పథకాన్ని ఎత్తివేసే ప్రమాదం ఏర్పడే పరిస్థితినెలకొంటుందని ఆవేదనవ్యక్తంచేశారు.వ్యవసాయపనులు వున్న సమయంలో ఈ బిల్లులో 60రోజుల పనిని నిషేధిస్తున్నారని అన్నారు. వ్యవసాయ సీజన్ లో ఉపాధి హామీ పనులు పూర్తిగా నిలిపివేయాలని చెప్పడం వల్ల కూలీలకు పని దొరకని స్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి చట్టం పేరుమార్చి వికసిత భారత్ ఖీఖీ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబి జి రాం జీ )పేరు పెట్టడం సమంజసంకాదన్నారు.గతంలో వున్న ఉపాధి హామీ చట్టం ప్రకారం 100 రోజులు తగ్గకుండా పని కల్పించాలని కోరారు.పనిదినాలు 200 రోజులకు పెంచాలన్నారు. కూలీని 307 నుండి రు.600 వరకు పెంచాలని డిమాండ్ చేశారు.గత ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని, తక్షణమే ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు ద్వారా జరిగే నష్టాలను ప్రజలకు అర్థం చేసేందుకు గ్రామాలలో అద్భుతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈనెల20 నుండి23 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బిల్లు పత్రాలను దగ్ధం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికై పార్టీ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు డబ్బు, మద్యం, కులం, మతం పేరుతో ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో అధిక స్థానాలలో గెలుపొందారని అన్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఎం అభ్యర్థులు వీటిని అన్నింటిని తట్టుకొని ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందన్నారు. సూర్యాపేట జిల్లాలో 9 సర్పంచ్ స్థానాలు,11 ఉప సర్పంచ్ స్థానాలు,126 వార్డు సభ్యులు గెలుపొందారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిసిన సిపిఎం అభ్యర్థులు ప్రజా హక్కులకై పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేయాలని కోరారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

### రాజీయే రాజమార్గం.

### ప్రసన్న కుమార్, డిఎస్పీ సూర్యాపేట డివిజన్.

సూర్యాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం !! కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకెన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## అధికార యంత్రాంగం పూర్తి అవగాహనతో కలిగి ఉండాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎంఏ), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈ నెల 22న నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ ఏర్పాట్లపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షి ంచారు. ఈ సమీక్షలో ఎన్‌డిఎంఏ డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, రహదారి ప్రమాదాలతో పాటు వివిధ రకాల విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.వరదల సమయంలో ప్రజలను ముందుగా అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించడం, రిలీఫ్ క్యాంపుల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారులు, పోలీస్, వైద్య, పౌర సరఫరాలు తదితర శాఖల మధ్య సమన్వయం మెరుగుపరచడానికే ప్రతి ఏడాది మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఆర్వో జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవో శేఖర్‌రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రాంరెడ్డిపల్లిలో వివాదాస్పద ఉపసర్పంచ్ ఎన్నిక

## ఆర్ఓ మోసపూరితంగా సంతకాలు వాడుకున్నాడని 8 మంది వార్డు సభ్యుల ఆరోపణ

మర్రిగూడ డిసెంబర్ 19ప్రభాత వా

ర్తాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికలు సక్రమంగా జరగలేదని, మోసపూరితంగా ఎన్నికను పూర్తి చేశారని ఎనిమిది మంది వార్డు సభ్యులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఉపసర్పంచ్ ఎన్నికను రద్దు చేసి, అందరి వార్డు సభ్యుల సమక్షంలో మళ్లీ ఎన్నిక నిర్వహించాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో మొత్తం 10 మంది వార్డు సభ్యులు గెలుపొందగా, అందులో 8 మంది వార్డు సభ్యుల మద్దతు లేకుండానే మొదటి వార్డుకు చెందిన పొగాకు పెద్ద సైదులును ఉపసర్పంచ్‌గా ఎన్నిక చేసినట్లు వారు తెలిపారు. ఈ ఎన్నిక ప్రక్రియలో ఆర్ఓ (రిటర్నింగ్ ఆఫీసర్) మోసపూరితంగా వ్యవహరించారని ఆరోపించారు. వార్డు సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వార్డు సభ్యులుగా



గెలిచినట్లు గుర్తింపు కోసం మాత్రమే సంతకాలు తీసుకుంటామని చెప్పిన ఆర్ఓ, ఉపసర్పంచ్ ఎన్నిక తీర్మాన పత్రంపై చదవడానికి అవకాశం ఇవ్వకుండా చేతిని అడ్డుపెట్టి తొందరగా సంతకాలు చేయించుకున్నారని పేర్కొన్నారు. తమ సంతకాలను ఉపసర్పంచ్ అభ్యర్థికి మద్దతు తెలిపినట్లు తప్పుడు రికార్డుల్లో చూపించి దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాము ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉపసర్పంచ్ అభ్యర్థికి మద్దతు ఇవ్వలేదని, ఆ పదవికి సంబంధించిన ఎలాంటి అంగీకార పత్రాలపై సంతకాలు చేయలేదని స్పష్టం చేశారు. ఇది సంతకాల దుర్వినియోగం, తప్పుడు రికార్డుల సృష్టి, మోసానికి సంబంధించిన తీవ్రమైన అంశమని వారు పేర్కొన్నారు. ఈ అంశంపై డిసెంబర్ 15న చందూరు ఆర్డీఓకు డిసెంబర్ 16న నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు డిసెంబర్ 17న హైదరాబాద్ ఎన్నికల కమిషన్‌కు వినతి పత్రాలు అందజేశామని, అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, సంతకాలు ఎవరు, ఎలా దుర్వినియోగం చేశారో నిర్ధారించి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, వివాదాస్పద ఉపసర్పంచ్ ఎన్నికను రద్దు చేసి, గెలిచిన వార్డు సభ్యుల సమక్షంలో మళ్లీ ఎన్నిక నిర్వహించాలని కోరారు. ఈ ఆరోపణలు చేసిన వారిలో 2వ వార్డు సభ్యుడు డబ్బు యాదయ్య, 3వ వార్డు సభ్యురాలు పగిళ్ల యాదమ్మ, 4వ వార్డు సభ్యురాలు నాగిళ్ల అంజమ్మ, 5వ వార్డు సభ్యుడు కొత్త లింగస్వామి, 7వ వార్డు సభ్యురాలు పగిళ్ల డవలమ్మ, 8వ వార్డు సభ్యుడు లవంగి మహేందర్, 9వ వార్డు సభ్యుడు ఎరుకల నిరంజన్ గౌడ్, 10వ వార్డు సభ్యురాలు వల్లపు హైమా ఉన్నారు.

# యూరియా ఇబ్బందులను తొలగించేందుకే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

యూరియా ఇబ్బందులను తొలగించేందు కు వ్యవసాయ శాఖ కొత్తగా ఖిఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ఖిను ప్రవేశపెట్టిందని కామే పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి అన్నారు. కామేపల్లి మం డలం లాల్యా తండా తో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బుకింగ్ యాప్ పై రైతుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. సాగు విస్తీర్ణం ఆధారంగా రైతు లు నచ్చిన డీలర్ వద్ద యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. కౌలు రైతులు కూడా యజమాని ఓటీపీతో బుకింగ్ చేసు కోవచ్చు అన్నారు. 24 గంటల్లోపు ఎరువు లు తీసుకోకపోతే బుకింగ్ రద్దవుతుందని తెలిపారు. అవగాహన కొరకు ఏఈఓలు రైతులకు సహాయం చేస్తారని పేర్కొన్నారు. యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు సూచనలు : మొబైల్ నెంబర్ ను ఉప యోగించి రైతులు యూరియా బుకింగ్ అప్లికేషన్లో సులభంగా లాగిన్ అవ్వవ చ్చు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబా టులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకు ఎవరైనా తనిఖీ



చేయవచ్చు. యూరియా బుకింగ్ పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు, పట్టాదారులు, నాన్‌పట్టా రైతులు, కౌలుదారులు మాత్ర మే అర్హులు. గుర్తింపును నిర్ధారించడానికి బుకింగ్ను సురక్షితం చేయడానికి, పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్ కు ఒక వన్‌టైమ్ పాస్వర్డ్ (ఓటీపీ) పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్ టైమ్ స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. బు కింగ్ విజయవంతంగా పూర్తయిన తర్వా త, మీ రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగు ల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయిం చబడుతుం దన్నారు. పంపిణీని సమర్ధ వంతంగా నిర్వహించడానికి సాగు విస్తీ ర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్ప్లిట్స్) విభజిం చబ డ్డాయి. జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైల ర్ లేదా ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం నుండి బుక్ చేసుకున్న యూరి యాను కొనుగోలు చేసే సౌలభ్యం రైతుల కు ఉంది. మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు. (ఉదాహరణకు, 1 ఎకరానికి 3 బ్యాగులు కేటాయించి నట్లయితే, మూడు వేర్వేరు రిటైలర్ల నుండి 3 బ్యాగులు కొనుగోలు చేయవచ్చు)సాగు ట్యాబ్లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడా నికి వీలు లేదని తారా దేవి తెలిపారు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుందని ఆ తర్వాత, ఉపయోగించక పోతే స్టాక్ను తిరిగి సిస్టమ్ లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటో మేటిక్గా గడువు ముగుస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు బి. జగదీశ్వర్, భాస్కర్, దీపక్ రెడ్డి, పి. వేదిత, జి. ఉష, గాదె నాగయ్య, మాలోత్ రామ చందర్, భూక్య శ్రీరాము లు, జరపల అశోక్, ఎడ్లపల్లి శేషగిరిరావు, భూక్య బిచ్చాలు, భూక్య లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# భర్త ఉప సర్పంచ్... భార్య వార్డు మెంబర్

**పంచాయితీ పోరులో విజయం సాధించి చరిత్రను తిరగ రాసిన శెట్టి శ్రీనివాసరా వు, మాధవి దంపతులు**

**తాళ్లగూడెం లో ఒకే ఇంట్లో ఇద్దరు ప్రజా ప్రతినిధులు**

కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

ప్రతిష్టాత్మకంగా జరిగిన గ్రామ పంచా యతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించా రు. భర్త ఉప సర్పంచ్ గా... భార్య వార్డు సభ్యురాలుగా ఎన్నికయ్యారు. అందుకు సంబంధించిన వివరములు ఇలా ఉన్నా యి. కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం రాజకీయ చైతన్యవంతమైనది. ఈ పంచాయతీలో ఈనెల 14న పంచా యతీ ఎన్నికలు జరిగాయి. గ్రామానికి చెం దిన బిఆర్ఎస్ నాయకులు శెట్టి శ్రీనివాస రావు నాల్గవ వార్డులో పోటీ చేసి సిపిఐ కూటమి అభ్యర్థిపై 26 ఓట్ల మెజార్టీతో గెలుపొంది పంచాయతీ ఉపసర్పంచిగా



ఎన్నికయ్యారు. శ్రీనివాస్ రావు కు ఎన్నిక ల్లో కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్ పార్టీలు మద్దతు నిచ్చాయి. ఆయా పార్టీల మద్దతు తో ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది సత్తా ను చాటి చెప్పాడు. తాళ్లగూడెం పంచాయ తీ చరిత్రను తద్వారా తిరగరాశారు. శ్రీని వాస రావు ను ప్రజలు ఎన్నికల్లో ఆదరిం చి ఆశీర్వదించారు. శ్రీనివాసరావు గత కొన్నేళ్లుగా గ్రామంలో నిర్వహిస్తున్న అనేక సామాజిక, సాంస్క ృతిక, చైతన్య, అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సైతం అతని గెలుపుకు నాంది పలికాయి. అదే విధం గా శ్రీనివాస్ రావు సతీమణి శెట్టి మాధవి కూడా 7 వార్డులో పోటీ చేసి 43 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. దీంతో ఒకే ఇంట్లో ఇద్దరు ప్రజా ప్రతినిధు లుగా ఎన్నికయ్యారు. భర్త ఉపసర్పంచిగా.. భార్య వార్డు మెంబర్ గా ఎన్నిక కావడం తో గ్రామస్తులు, గులాబీ పార్టీ శ్రేణులు, ఎన్నికల్లో మద్దతునిచ్చిన పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. వారిని అభినందిం చారు. ఘనంగా సన్మానించి వారి విజయా న్ని అభినందించారు. తాళ్లగూడెం పంచా యతీ చరిత్రలో బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ పదవిని కైవసం చేసుకోవటం ఇదే ప్రప్రదమం.

# గ్రూప్ 3 ఉద్యోగం పొందిన నర్సింగ్ విజయ్ కు సన్మానం



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :

టి జి పి ఎస్ సి ప్రకటించి న గ్రూప్ 3 ఫలితాల్లో ర్యాంకుతో ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన పట్ట ణానికి చెందిన నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ను బిజెపి పట్టణ పార్టీ అధ్య క్షుడు కొండ హరీష్ గౌడ్, 15వ వార్డు యూత్ సభ్య లు శుక్రవారం ఆయనను శాలువాతో సత్కరించి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షు డు కొండా హరీష్ గౌడ్ మాట్లాడుతూ పేద గౌడ కుటుంబంలో జన్మించి అహర్నిశలు శ్రమించి గ్రూప్ 3 పోటీ పరీక్షలో ఉద్యోగ సాధించిన నర్సింగ్ విజయ్ ను యువత ఆదర్శంగా తీసుకొని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమగాని నరసింహగౌడ్, పొనుగుపా టి వెంకటేశ్వరరావు, రాతి కింది వీరబాబు, అయిల అజయ్ నర్సింగ్ వినోద్, పొనుగుపాటి విజయ్, గ్యాస్ వెంకటి, బత్తిని సత్య నారాయణ, మట్టపల్లి యాదాద్రి తదితరులు ఉన్నారు

# ముస్లిం మహిళ ను అవమాన పరిచిన బీహార్ సిఎంపై కేసు నమోదు చేయాలి



హుజూర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ముస్లిం మహిళా డాక్టర్ హిజాబ్ ను బలవంతముగా లాగడం చట్టాన్ని, రాజ్యాంగ నియమ నిబంధనల సూత్రాలను అవమానించడమేనని ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి. అజీజ్ పాషా అన్నారు. ఈనెల 15 తేదీన బీహార్ స్టేట్ పాట్నాలో జరిగిన ఆయుష్ డాక్టర్ ల నియామక పత్రాలు అందించే కార్యక్రమములో సీయం నితీష్ కుమార్ ఓ ముస్లిం మహిళా నకాబ్, హిజాబ్ ను లాగారని , ఇది ముస్లిం మహిళల గౌరవాన్ని, మత స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని మండిపడ్డారు . వెంటనే సిఎం పై కేసు నమోదు చేసి మరోసారి ఇలాంటి ధుచ్చర్య లు జరగకుండా చూడాలని శుక్రవారం పోలీసు స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు . సిఎం నితీశ్ ముస్లిం మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . అనంతరం ఇది ముస్లిం మహిళల గౌరవాన్ని, మత స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని దీనిపై విచారణ జరగాలని వినతి పత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో ఎంఎ అబ్దుల్ మజీద్, ఎస్.కె మన్సూర్ అలీ, అబ్దుల్ ఖాదర్ సాబ్, రహీం భాయ్, జాకీర్ భాయ్ సిరాజ్, నాగుల్ మీరా, ఖయ్యూం ఇబ్రహీం, సోహెల్, ఖాదర్ భాయ్, రషీద్ భాయ్, రియాజ్, జానీ భాయ్, చోట షఫీ, జానీమియా, ఇమ్రాన్, అలీ, లతీఫ్ ,ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు .

# ఖనిజ సంరక్షణ వారోత్సవాలు

మేళ్లచెరువు, డిసెంబర్19, ప్రభాతవార్త:




గనుల, పర్యావరణ ఖనిజ సంరక్షణ వారోత్సవాలు మేళ్లచెరువు లోని మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి . ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమములో యూనిట్ హెడ్ యన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గనుల, పర్యావరణ ఖనిజ సంరక్షణ కు మై హోమ్ ఇండస్ట్రీస్ సిమెంట్స్ ఎంతగానో కృషి చేస్తుందని ఆయన చెప్పారు. మైన్స్ సిబ్బంది పర్యావరణ , ఖనిజ సంరక్షణ సంబంధించి స్క్రిప్టులు , బహుమతుల అందజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ మైన్స్ జీఎం శ్రీనివాసరావు, పర్యావరణ ,ఖనిజ సంరక్షణ అబ్జర్వేషన్ టీమ్స్ ,అప్పలరాజు, నరేష్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

తుంగతుర్తి. డిసెంబర్ 19. ప్రభాత వా

అన్నారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని నూతన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అన్నారం ఎక్స్ రోడ్ నుండి అన్నారం గ్రామం వరకు రోడ్డును విస్తరణ పనుల



కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడుతూ తాను గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తన సొంత నిధులతో రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. సుమారుగా మూడు కిలోమీటర్ల మేర ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించడంతోపాటు ఉన్న గుంతలను పూడ్చి వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. తాను గ్రామానికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరిత , వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు , సుకన్య ,జానకమ్మ, శ్యామ్ ,ఉమా, ప్రవీణ్, లావణ్య, సోమయ్య, చిరంజీవి గ్రామ ముఖ్యులు మాజీ వైస్ ఎంపీపీ దొంగర్ శ్రీనివాస్, మట్టపెల్లి వెంకట్, తన్నీరు యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ చిత్తలూరి సోమశేఖర్ పోతరాజు, రాములు, నరేష్ ,సతీష్, మహేష్, కృష్ణ ,రాయుడు ,వీరయ్య , శ్రీకాంత్, గణేష్, రాజు ,సోమయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాలికలు సమస్యలు వచ్చినపుడు సమయస్ఫూర్తి గా వ్యవహరించాలి

తుంగతుర్తి . డిసెంబర్ 19. ప్రభాత వా

మహిళా శిశు సంక్షేమ శాఖలోని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఖిబేటీ బచావో బేటీ పడావోఖి పథకంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల (రీబితీజు)లో శుక్రవారం బాలికా చైతన్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ.. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. సమాజంలో బాలికల పట్ల ఉన్న వివక్షను రూపుమాపడమే ఖిబేటీ బచావో బేటీ పడావోఖి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

సందేశంలోని ముఖ్యాంశాలు

విద్యే ఆయుధం ,ప్రతి బాలిక ఉన్నత చదువులు చదివి సమాజంలో



తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలి. ఆర్థిక స్వాలంబన సాధించినప్పుడే మహిళలకు గౌరవం లభిస్తుంది.

చట్టాలపై అవగాహన: బాల్య వివాహాల నిర్మూలన, పోక్సో చట్టం, మరియు మహిళా రక్షణ చట్టాల పట్ల ప్రతి విద్యార్థిని అవగాహన కలిగి ఉండాలి.

ప్రభుత్వ ప్రోత్సాహం ప్రభుత్వం బాలికల విద్య కోసం అందిస్తున్న రాయితీలు, వసతులను సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు.

ఆరోగ్యం , పరిశుభ్రత ,చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పట్ల శ్రద్ధ వహించాలని విద్యార్థినులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ వో , మహిళా శిశు సంక్షేమ శాఖ జెండర్ స్పెషలిస్ట్ వినోద్, భవ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచులను సన్మానించిన ఏఐసిసి సభ్యులు ర్నా రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తుంగతుర్తి . డిసెంబర్ 19. ప్రభాతవా

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన దేవుని గుట్ట తండా గ్రామకాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గుగులోతు స్వాతి భాస్కర్ నుశుక్రవారం ఏఐసీసీ సభ్యులు ర్నా రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రాష్ట్ర



ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాభివృద్ధికి ఉపయోగించి మంచి పేరు తెచ్చుకోవాలని గ్రామానికి మంచి సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

## గ్రూప్-3లో ఇద్దరికీ ప్రభుత్వ ఉద్యోగాలు

మోతె, డిసెంబర్ 19 ప్రభాత వార్త..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన గ్రూప్-3 తుది ఎంపిక జాబితాలో మోతె మండలానికి చెందిన ఇద్దరు యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. వారిలో మోతె గ్రామానికి చెందిన బొల్లం గోపాలకృష్ణ, మరియు గోపతండాకు చెందిన జరపుల రంగా. బొల్లం గోపాలకృష్ణ





జూనియర్ అసిస్టెంట్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ ఫేర్ ఉద్యోగం కు ఎంపికయ్యాడు. ఇతను 1వ నుండి 4వ తరగతి వరకు శ్రీ వెంకటేశ్వర విద్యాలయం మామిళ్లగూడెం లో, 5వ నుండి 10వ తరగతి వరకు సర్వేల్ స్కూల్లో చదివాడు. గ్రాడ్యుయేషన్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లోని నీట్ కళాశాలలో పూర్తిచేశాడు. ప్రస్తుతం సివిల్స్ మెయిన్స్ పరీక్ష రాసాడు. జరపుల రంగా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఎంపికయ్యాడు. ఇతను ఒకటి నుండి 10వ తరగతి వరకు తుమ్మ గూడెం ప్రభుత్వ పాఠశాలలో చదివాడు .ఖమ్మం జిల్లాలోని శ్రీ కవిత ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడు. ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు తండ్రి మరణించడంతో, తల్లి కూలి పని చేస్తూ చదివించగా, అనేక కష్టాలను అధిగమించి ఈ స్థాయికి చేరాడు. ఈ సందర్భంగా జరపుల రంగా మాట్లాడుతూ తన లక్ష్యం ఐఏఎస్ అధికారి కావడమేనని, తల్లి ప్రోత్సాహం, స్నేహితుడు భూక్య సూర్య సహకారంతోనే చదువులో రాణించగలిగానని తెలిపారు.

## నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

### మణి ముఖుర గోల్డ్ షాప్ సహకారంతో నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

శ్రీ విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా అన్ని శుభాలు కలగాలని శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ సంతోషిమాత దేవాలయం అన్నదాన హాల్ లో సూర్యాపేట కు చెందిన మణి ముఖుర గోల్డ్ షాప్ సహకారంతో నూతన ఆంగ్ల సంవత్సరం 2026 క్యాలెండర్ ను కమిటీ సభ్యులు,భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత అమ్మవారు ప్రతి ఇంటిలో కొలువై ఉండాలని కోరుతూ చాలా ఏండ్ల తరువాత నూతన సంవత్సరం క్యాలండర్ ప్రింట్ చేయించి భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ సహాయ కార్యదర్శులు యమా వెంకటేశ్వర్లు,దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి సభ్యులు కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ, తెడ్ల పల్లవి,శ్రీ సంతోషిమాత ప్రియ భక్తులు నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణుల పల్లి నాగమణి, బ్రాహ్మండ్ల పల్లి శోభ,యమా విజయలక్ష్మి, ప్రొద్దుటూరు విజయలక్ష్మి,తల్లాడ రమాదేవి, బచ్చు నీరజ, దాచేపల్లి కవిత,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## మేడి సంపత్‌కు పితృ వియోగం - పరామర్శించిన ప్రజాప్రతినిధులు

జాజిరెడ్డిగూడెండిసెంబర్ 19 (ప్రభాత వార్త)

అర్వపల్లి గ్రామ 5వ వార్డు సభ్యుడు మేడి సంపత్‌కు పితృ వియోగం కలగడంతో ఆయన తండ్రి, విశ్రాంత వైద్య ఉద్యోగి మేడి బిక్షమయ్య ఇటీవల చనిపోయారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప



సర్పంచ్ మామిడి శ్రీను ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, మూసి చైర్మన్ అలువాల వెంకటస్వామి మేడి సంపత్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, సంతోష్, మేకల సంతు, వార్డు సభ్యులు లింగంపల్లి సైదులు, నోముల కార్తీక్‌తో పాటు ముఖ్య నాయకులు మధు చారి, కొప్పోజు కిరణ్, వెంకన్న, అనిల్, వేణుగోపాల్, ఉమేష్, నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## ఉద్రిక్తంగా మారిన ఉపసర్పంచ్ ఎన్నిక ఎట్టకేలకు ఎన్నికైన శిరీష రెడ్డి....

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 19

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సొంతమండలంలోని మేజర్‌గ్రామ పంచాయతీ నార్కట్పల్లి ఉప సర్పంచ్ ఎన్నిక నాటకీయ పరిణామాల పూర్తయింది. మొదటి విడతలు ఎన్నికలు పూర్తయినప్పటికీ ఉపసర్పంచ్ ఎన్నిక కుదరకపోవడంతో క్యాంపు రాజకీయాలు నాటకీయ పరిణామాలు ఉద్రిక్తతల మధ్య పెట్టకేలకు శుక్రవారం పూర్తయింది గ్రామపంచాయతీ కి చెందిన 14 వ వార్డు సభ్యురాలు సామ శిరిషరెడ్డి నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఎంపికయ్యారు. ఎన్నిపూర్తయ్యేవరకు భారీ బందోబస్తు నెలకొల్పినప్పటికీ టెన్షన్ వాతా వరణం చోటు చేసుకుంది. ఒక దశలో ఉపసర్పంచ్ పదవికి పోటీ వడుతున్న మట్టిపల్లి శ్రీనివాస్, సామ శిరీష రెడ్డిల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో శ్రీనివాస్ అనుచరుడు రాజు ఆత్మాహుతికి పాల్పడ్డారు. 13వ వార్డు అభ్యర్థి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారని, బిసి నాయకుడని, ఉప సర్పంచ్ పదవి ఇవ్వకుండా వార్డు సభ్యులు క్రాస్ ఓటింగ్ కు పాల్పడుతున్నట్టుగా తెలుసుకున్న రాజు ఆవేదనకు గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడటంతో పోలీసులు గమనించి నిలవరించారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఇక ఉప సర్పంచ్ ఎన్నిక వివరాల్లోకి వెళితే నార్కటపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో 14 వార్డులు ఉండగా, బిజెపి 3, బిఆర్ఎస్ 3, కాంగ్రెస్ 4, సిసిఎం 2, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇద్దరు గెలిచారు. దీంతో ఎన్నికలరోజే ఉప సర్పంచ్ ఎన్నికచేయడానికి ప్రయత్నించగా, అభ్యర్థుల మధ్య అవగాహన కుదరకపోవడంతో వాయిదా వడింది. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన సామా శిరిషరెడ్డి, మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్ ఉప సర్పంచ్ కోసం తీవ్రంగా పోటీ వడ్డారు. శ్రీనివాస్యాదవ్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రధాన అనుచరుడుగా పేరొందినప్పటికీ స్థానిక కాంగ్రెస్ నాయకులు కొంతమంది బిసికి సర్పంచ్ స్థానం లభించడంతో, ఓసికి ఉప సర్పంచ్ కావాలని పట్టుపట్టి ఎమ్మెల్యేలు వీరేశం, రాజగోపాలరెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను సంప్రదించారు. సొంత పార్టీ అభ్యర్థులు మద్దతు నిరాకరించినప్పటికీ చాకచక్యంగా క్యాంపు



రాజకీయాలు నడిపి వార్డు సభ్యులుగా గెలుపొందిన సిపిఎం, బిజెపి అభ్యర్థులు ఆ పార్టీకి మద్దతిచ్చేలా చేసుకున్నారు. ఎన్నికల సమయంలో ఓటింగ్ కి లేని సామాజిక వర్గం భేదం ఉపసర్పంచ్ ఎన్నిక సమయంలో ఎందుకు వస్తుంది అని మరికొందరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో నకిరేకల్ కాంగ్రెస్లో మంత్రి,ఎమ్మెల్యేల మధ్య వర్గ పోరు ముందు ముందు ఏ స్థాయిలో ఉండబోతుందో వేచి చూడాలి అని మరికొందరు ఆరాటపడుతున్నారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగిన ఉపసర్పంచ్ ఎన్నికకు డిఎస్పి శివరాం రెడ్డి సిఐ నాగరాజు ఎస్సై క్రాంతి కుమార్ మరియు పోలీసు సిబ్బంది సహకారంతో ఎంఈఓ తగవులు తప్ప ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నందుకుగాను మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు,మండల ప్రజా పరిషత్ అధికారి ఉమేష్, ఎంపీఓ సుధాకర్, రెవిన్యూ సిబ్బంది వారికి ధన్యవాదాలు తెలిపారు.

